

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 51 సంచిక 254

శనివారం 19-12-1964 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

గాంధీజీహత్యకుజరిగినకుట్ర సందర్భాల పైమరల్విచారణ: శ్రీ నందా హామీ

గోపాల్ గాడ్సే, కర్కారేలనువిడుదల చేసినందుకు రాజ్యసభ సభ్యుల నిరసన

హిందూ మహాసభ కార్యాలయంలో గాడ్సేకు జరిగిన స్వాగతంపై దేవకీనందన్ నారాయణ్ ప్రశ్న

న్యూఢిల్లీ, డిశంబరు 18 :

గాంధీ హత్య సందర్భంలో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవించిన గోపాల్ గాడ్సే విడుదల అయిన తర్వాత, 1961 లో తాను దాఖల్ చేసిన అప్పీలును కొట్టివేసినందుకు నిరసన తెల్పుతూ సుప్రీంకోర్టుకు జాబు వ్రాశాడట.

ఢిల్లీ హిందూమహాసభ భవనానికి అతడు వెళ్ళినప్పుడు అక్కడివారు పూదండ వేసి గౌరవించారట. అటుపైన అక్కడ ఒక సభ జరిగిందిట.

ఈ విషయాలు ప్రభుత్వానికి తెలుసునా అని శ్రీ దేవకీనందన్ నారాయణ్ నేడు రాజ్యసభలో అడిగారు.

దేశీయ వ్యవహారాల మంత్రి గుల్జారీలాల్ నందా, గౌరవ సభ్యుడు తెలిపినది అదనపు సమాచారం కావచ్చునన్నారు ఏమైనా లోగడ సభలో పూనాలో గాడ్సేకి జరిగిన సమ్మానం వగైరాల గురించి చర్చ జరిగినప్పుడు చెప్పిన ప్రకారం గాంధీజీ హత్యకు ప్రయత్నం గురించి ముందుగానే తెలుసునని వారి ప్రకటనల గురించి, పూర్తి దర్యాప్తు చేయించబడుతుందనీ, అప్పుడు అన్ని విషయాలూ గమనించబడతాయనీ అన్నారు.

గాడ్సే, కర్కారేల విడుదల గురించి మహారాష్ట్రప్రభుత్వానికి 5 రోజులముందే తెలియజేశామని శ్రీ నందా వేరేప్రశ్నలకు జవాబు చెప్పారు.

వారి విడుదల శాంతిభద్రతలను కాపాడే వారిపట్ల గౌరవాన్ని భంగించదాఅని శ్రీ ఎ. డి. మణీ అడుగగా, తాము దానితో ఏకీభవించజాలరని శ్రీ నందా అన్నారు, దుష్టభావాలు, అభిప్రాయాలు. అనారోగ్యకరమైన మానసిక రుగ్మతలూ ఇంకా ఎక్కడ ఎంతవరకూ ఉన్నాయో ఇందువల్ల తెలిసిందనీ, ఈ పరిస్థితితో వ్యవహరించటానికి మరీ తమిరుగయిన స్థితిలో వున్నామని తమ అభిప్రాయమనీకూడా శ్రీ నందా అన్నారు.

అంతకుముందు సహాయ దేశీయాంగమంత్రి జె. సుఖలాల్ హాథీగాడ్సే, కర్కారేల విడుదల గురించి వివరించారు.

యావజ్జీవ శిక్ష అంటే మృతి పర్యంతరం అని 1961 లో గాడ్సే అప్పీలును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు వెల్లడించిన అభిప్రాయాన్ని గమనించలేదా అని శ్రీ దేవకీనందన్ నారాయణ్ ప్రశ్నించారు.

ఆ అభిప్రాయాన్ని ప్రభుత్వం గమనించకపోవటం అవేదిలేదని' జైలు మాన్యూల్‌లోని నిబంధనల ప్రకారం శిక్షితుల ప్రవర్తన గురించి 14 ఏండ్ల తర్వాత 20 ఏండ్ల తర్వాత పరిశీలనలు జరిపి శిక్షరాయితీ ఇవ్వటం, విడుదలచేయటం జరగవలసి వున్నదనీ, ఆప్రకారం ఈ శిక్షితులు 24 ఏండ్ల పైచిలుకు కాలం శిక్ష అనుభవించినందువల్ల వారిని విడుదల చేయవచ్చుననీ ప్రభుత్వం భావించిందనీ శ్రీ హాథీ అన్నారు.

శిక్షాకాలం పూర్తి అయినతర్వాత కూడా ఒక వ్యక్తిని నిర్బంధంలో వుంచే అధికారం ప్రభుత్వానికి కలదని సుప్రీంకోర్టు ఒక నిర్ణయం చేసివున్నదని శ్రీ నందా తెలియజేశారు.

శ్రీ గుల్జారీలాల్ నందా జవాబుగా శ్రీ నందా ఇట్లా చెప్పారు. 14 ఏండ్ల అనంతరం విడుదల అనేది మరీ తొందర అయేది. ఒక దశలో మహారాష్ట్రప్రభుత్వం 14 ఏండ్ల అనంతరం వారిని విడుదల చేయవద్దనీ, 15 నిండ్లు ముగిసినతర్వాత విడిచిపెట్టవలసిందనీ సలహా ఇచ్చిందనీ ఆ సలహాదృష్ట్యా ఈ వ్యవహారం పరిశీలించబడింది.



రైపుళ్లకు "పిల్లికళ్లు"

న్యూయార్కు, డిసెంబరు 18 : రాత్రిపూటగూడా మంచి చూపులో రైపుళ్లను ప్రయోగించగలందులకు వీలుగా ఆ మెరికాలో శాస్త్రజ్ఞులు, పరిశోధనలు సాగించి కృతకృత్యులైనారు.

ఈ శాస్త్రవేత్తల ఏర్పాట్లను అనుసరించి, రాత్రిపూట చంద్రకాంతిని, నక్షత్రకాంతి, ఆకాశపు మెరుపును హెచ్చుచేసి, లక్ష్యాలను గుర్తించి ఆయుధాన్ని ప్రయోగించగల వీలు సైనికులకు కల్గించే పద్ధతి ఈ ఆయుధాలలో సమకూర్చబడుతుంది.

ఆయుధాలలో అమర్చబడే ఈసాధన విశేషాలు రాత్రివేళ్లలో పిల్లులకు కళ్లు కల్పించినవిధంగా సైనికులకు గూడా కొత్త కళ్లను సృష్టించగల్గినవి అవుతాయి.

ఈ "కొత్త కళ్లు" మూడు సైజులలో ఇప్పుడు ఉత్పత్తి చేయబడుతున్నాయి. చిన్నరకం "కళ్లు"మామూలు రైపుళ్లలో వేసుకుంటారు. మధ్యరకం ఆయుధాలకు మధ్యరకం "కళ్లను" తయారుచేస్తున్నారు. ఇంకోరకం "కళ్లు రాత్రి గస్తీచర్యకు ఉపయోగపడేందుకు వీలుగా తయారు చేయబడుతున్నాయి. వీనిని ఒక కోణకారపు సాధనానికి అమర్చి ఎక్కడికి పడితే అక్కడికి తీసుకపోయేందుకు వీలుగా నిర్మిస్తున్నారు.

అణ్వాయుధాలు లేని దేశాలకు రక్షణ హామీ

సోవియట్ యూనియన్‌తో చర్చల్లో ప్రాధాన్యం వహించాలని బ్రిటన్ రక్షణమంత్రి ప్రకటన

లండన్, డిసెంబరు 18: అణ్వాయుధాలులేని దేశాలకు అవిగల దేశాలు సమష్టిగా ఇటీవ్టమైన హామీ ఇచ్చే విషయమే ఇకిమీదట సోవియట్ యూనియన్‌తో సంప్రతింపులలో ప్రధానాంశంగా వుంటుందనీ, ఒకవేళ ఆదేశం అందుకు అంగీకరించకపోతే, అణ్వాయుధాలు గల పాశ్చాత్యదేశాలైనా ఆ విధమైన హామీ ఇవ్వటం సాధ్యమవుతుందేమో చూడవలెనీ బ్రిటన్ రక్షణమంత్రి డెనిస్ హీలే రాత్రి కామన్స్‌లో అన్నారు.

బ్రిటన్ రక్షణ నిధానాలపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ హీలే ఇట్లా అన్నారు: చైనా అణ్వాయుధాన్ని తయారుచేయటం కాని ఇరుగు పొరుగువున్న ఆసియాదేశాలను మనస్తాపంతోకూడిన సంతయావస్థలో పడవేసింది. వాటలో కొన్ని ఆత్మరక్షణకై తామూ ఆటంబాంబులు తయారుచేసుకోగలమని నమ్ముతున్నాయి. కాని ఆసియాలో ఈపోటీ ప్రారంభం అయితే అది అభిమానవకోటి సర్వనాశనానికి దారితీస్తుంది. అయితే చైనానుంచి ఏర్పడిన ముప్పును నివారించేటు ఏమీలేకుండా ఆ ఆయుధాల నిర్మాణం ఆపివేసేందుకు అక్కడి మన మిత్రదేశాలను ఒప్పించటం: మనకు ఉత్తమమార్గం అణ్వాయుధాలుగల దేశాన్నికలిపి వాటికి అణ్వాయుధ ప్రయోగాలనుంచీ, వాటినుంచీ నటిష్టమైన హామీ ఇవ్వటం సోవియట్ యూనియన్‌తో ఇకిమీదటజరిపే సంప్రతింపులలో ఇదే ప్రధానాంశంగా వుండాలి. అందుకు ఆ దేశం అంగీకరించకపోతే అణ్వాయుధాలున్న పాశ్చాత్యదేశాలైనా అట్టి హామీ ఇవ్వటం సాధ్యమేమోకూడాలి. ముఖ్యంగా అణ్వాయుధాలులేని దేశాలలో విబంధ విధానం అనుసరించేవాటికి ఇది తీవ్రమైన సమస్య.

అట్లాంటిక్ అణ్వాయుధ బలగం ఏర్పాటు విషయంలో కొత్త ప్రతిపాదన నాటోమండలిని త్రోసిరాజనేటట్లు వున్నదని వచ్చిన విమర్శకు, ఆ భావానికి తావులేదని శ్రీ హీలే సమాధానం చెప్పారు.

రక్షణ విధానాలు, ముఖ్యంగా అణ్వాయుధాల విషయంలో ప్రభుత్వ వైఖరికి కామన్స్‌సభ రాత్రి ఆమోదం తెలిపింది. ప్రభుత్వానికి అనుకూలంగా 311, ప్రతికూలంగా 291 ఓట్లు పడ్డాయి.

కన్సర్వేటివ్ ప్రతికూలపక్షం ఒత్తిడివల్ల ఈ ఓటింగు అవసరం అయింది. ప్రధాని విల్సన్ కన్సర్వేటివ్‌ల విమర్శను పటాపంచలు చేశారు.

నాగవిద్రోహులతో తిరిగి మంతనాలు

28 నుంచీ ప్రారంభం: జయప్రకాశ్ ప్రకటన

కలకత్తా, డిశంబరు 18: అజ్ఞాత నాగ నాయకుల మధ్య, భారత ప్రభుత్వ ప్రతినిధులమధ్య డిశంబరు 28 నుంచి తిరిగి మంతనాలు కోహిమా సమీపంలోను ఖెడిమా గ్రామంలో ప్రారంభం కాగలవని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఇచ్చిన పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు.

ఢిల్లీలో ప్రేలుళ్లు

సందా తీవ్రవైఖరి

న్యూఢిల్లీ, డిశంబరు 18: ఢిల్లీలో ఇటీవల జరిగిన ప్రేలుళ్లు నాటు టపాకాయల ప్రేలుళ్లే అయినా, వాటిని గురించి తాను చాలా తీవ్రమైన వైఖరిని అవలంబిస్తున్నట్లు దేశీయాంగమంత్రి శ్రీ నందా నేడు లోక్‌సభలో విశదంచేశారు.

ఈ ప్రేలుళ్లను గురించి దర్యాప్తుజరిపి, వాటిని నిరోధించడానికి పూర్వం నియమించబడిన "స్పెషల్‌స్క్వాడ్"ను తిరిగి ప్రవర్తింపచేయడము, బలపరచడము జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ఈ ప్రేలుళ్లనుచూచి ఆందోళన అవసరమని, వీటివెనుక రాజకీయమైన ఉద్దేశాలు ఏమీలేవని, ఇవి పట్టి అల్లర్లకోసం జరుపబడిన వని కూడా శ్రీ నందా చెప్పారు.

ఈ ప్రేలుళ్లను గురించిన వచ్చిన ప్రశ్నలపై ఒక ప్రకటనచేస్తూ జరిగిన రెండు సంవత్సరాలుగా ఢిల్లీలో ప్రేలుళ్లు జరక్కుండా కాలం జరిగిపోయిందనీ, తిరిగి ఇటీవలనే ఇవి ప్రారంభం అయినాయనీ, ఈ విషయంలో జాగ్రత్తకోసం అన్ని ఏర్పాట్లు చేయబడినాయని శ్రీ నందా విశదంచేశారు.

ఈ పరిస్థితిని అదుపులో పెట్టడానికి ఎంత కాలం పడుతుందని ప్రొ. డి. సి. శర్మ ప్రశ్నించారు.

ఆ ప్రశ్నకు ఆయన నవ్వుటాలకుగా చేస్తున్నట్లు అనుకుంటున్నానని శ్రీ నందా అన్నారు.

తాను గట్టిగానే ఆ ప్రశ్న వేశామని శ్రీ శర్మ అన్నారు.

అప్పుడు శ్రీ నందా "ఈ వ్యవహారంలో తీసుకొనవలసిన జాగ్రత్తలన్నింటిని తీసుకుంటున్నాము" అని ఆయనకు హామీ ఇచ్చారు.

త్వరలో రష్యానుంచి మిగ్ విమానాల సరఫరా

న్యూఢిల్లీ, డిశంబరు 18 : భారతదేశానికి సప్లయి చేయడానికి రష్యా అంగీకరించిన మిగ్ విమానాలు ఇక త్వరితగతిని అందజేయబడగలవని తెలుస్తున్నది. ఈ సంవత్సరాంతంలోగా ఆరు జెట్ విమానాలను రష్యా భారత్‌కు అందజేయవచ్చునను కుంటున్నారు. వీటికి సంబంధించి కాంట్రాక్టు వ్రాసుకొని చాలాకాలం కావస్తున్నది.

ఈ పని పూర్తి అయినతర్వాత జనవరి నుంచి ఈ ఉభయదేశాలు కుదుర్చుకున్న కొత్త ఆయుధసరాలు ఒప్పందంప్రకారం సమకూర్చవలసివున్న విమానాలను సరఫరాచేయడం ప్రారంభం చేస్తుందనుకుంటున్నారు. ఈ ఒప్పందంప్రకారం మూడు స్క్వాడ్రన్ల విమానాలను రష్యా సప్లయి చేయవలసివుంది. ఈ విమానాలలో అకాశంలో ప్రయోగించడానికి వీలైన రాకెట్లు (మిసైల్స్) అమర్చబడివుంటాయి.

కొన్ని విమానాలను ఇక్కడే స్థానికంగా కూర్చడం జరుగుతుందని, అందువల్ల రష్యా సహాయంతో విమానాల ఉత్పత్తి ప్రారంభం అయ్యేలోపల భారతీయులకు ఈ రకం రష్యన్ విమానాల నిర్మాణం వ్యవహారంలో దక్షత ఏర్పడేందుకు వీలుగా ఇటువంటి కార్యక్రమం నిర్వహింపబడవచ్చునని కూడా అనుకుంటున్నారు.

రష్యానుంచి వచ్చే 'మిగ్' విమానాలను సరిగా నిర్వహించడంలో చేమి, వాటి మరమ్మత్తుల విషయంలోచేమి, సోవియట్ నిపుణులు భారతీయులైన సాంకేతికులకు శిక్షణ ఇస్తారు.

ఇప్పుడు రష్యా సమకూర్చబోతున్న ఈ విమానాలు భారతదేశం అవసరాలమేరకు సంస్కరింపబడినట్లు తెలియవస్తున్నది.

సమితి ఆర్థికసంక్షోభం

సంతృప్తికరంగా పరిష్కారం కావచ్చు

న్యూయార్కు, డిసెంబరు 18 : సమితికి వాటిల్లిన ఆర్థిక సంక్షోభం సంతృప్తికరంగా పరిష్కారం కాగలదని, జనవరినుంచి సమితి సమావేశం నిరాటంకంగా కొనసాగగలదని తాను భావిస్తూ భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ఇచ్చట పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

స్వరణ్‌సింగ్ గతరాత్రి న్యూయార్కు నుంచి భారత్‌కు బయలుదేరారు. ఈ సందర్భంలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ సమితిలో ఈ ఆర్థిక సంబంధమైన వివాదాలు మూలంగా సమితి సర్వప్రతినిధిసభకు కొంత ప్రతిబంధకం ఏర్పడివున్నదన్నారు.

[ఇప్పుడు అనుకుంటున్నదాన్నిబట్టి సమితి సర్వప్రతినిధిసభ వచ్చేవారంలో వాయిదా పడుతుందని, తిరిగి 1965 జనవరి 11 న సమావేశం కావచ్చునని తెలుస్తున్నది.]

ఇప్పుడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, సమితి సమావేశం ప్రారంభం కావడానికి ముందు సమితి భవిష్యత్తుమగూర్చే అంతా భయపడ్డారని, సమితి బకాయిలను చెల్లించడం కొన్ని కొన్ని దేశాలు మొండికి వెయ్యడంవల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని, అయితే అగ్రరాజ్యాలకు సమితిని భగ్నం చెయ్యడం ఇష్టం కానందువల్ల సమితి సమావేశం కొనసాగిందని సర్దార్ స్వరణ్‌సింగ్ అన్నారు.

ఇప్పుడు సభ్యరాజ్యాలలో స్వచ్ఛంద విరాళాలవర్తతికి ప్రాముఖ్యం లభిస్తున్నదని, సమస్తం ఏర్పడిన ప్రతిష్టంభనకు ఇది పరిష్కారమార్గం కావచ్చునని కూడా ఆయన తెల్పారు.

న్యూయార్కులో శ్రీ స్వరణ్‌సింగ్ మూడు వారాలు వున్నారు. ఈ మూడు వారాలలో ఆయన 24 దేశాల విదేశాంగ మంత్రులను కలుసుకొని మాట్లాడారు.

విజయవాడ ఆస్పత్రికి ధనం

మంత్రి శివరామప్రసాద్ ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 18 : విజయవాడలో కొత్త ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణము విషయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో సంప్రదించి కొంతధనాన్ని కేటాయించాలని అనుకుంటున్నామనీ, ఇదివరకు ఆస్పత్రికోసము నేకరించిన 90 యకరాల భూములోను 25 యకరాల లోఉద్యోగభీమా పథకానికి సంబంధించిన ఆస్పత్రి నిర్మాణము జరుగుతున్నదనీ రాష్ట్ర ఆరోగ్యవైద్యశాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ నేడు తెలియజేశారు.

మిగతా ప్రాంతములోకూడా ప్రభుత్వఆస్పత్రి నిర్మాణపు పని త్వరలోనే ప్రారంభముకాగలదని ఆశిస్తున్నామనీ ఈ విషయమై వివరమైన పథకాన్ని తయారుచేస్తున్నారనీ మంత్రి చెప్పారు.

ఆంధ్రకు కొత్త రైల్వే మండలం

సికింద్రాబాదు కేంద్రంగా త్వరలో ఏర్పాటు: కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, డిశంబరు 17 : సికింద్రాబాదు కేంద్రంగా త్వరలో ప్రత్యేక రైల్వే మండలం ఏర్పాటుచేయబడుతుంది. ఈ రైల్వేమండలం ఏర్పాటునుగురించి కేంద్ర ప్రభుత్వం నేడు ఉన్నతస్థాయిలో నిర్ణయంచేసింది. ప్రత్యేక రైల్వే మండలం కావాలని ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ఆందోళన ఈవిధంగా ఫలించింది.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వేలు కొన్ని దక్షిణమండలంలోను, కొన్ని కేంద్ర రైల్వే మండలంలోను వున్నాయి. ఇందులో దక్షిణరైల్వే చాలా పెద్దదిన్నీ, కేంద్ర రైల్వేమండలం విస్తృతమై విసుగుబాటు లేనిదిన్నీగా తయారైవున్నాయి.

ఇప్పుడు ఈ కొత్తమండలంలో 6172 మైళ్ల రైల్వేమార్గం వుంటుంది. పాల్కి, సికింద్రాబాద్, షోలాపూర్, విజయవాడ సెక్షన్‌లు ఇందులో వుంటాయి. ధోండ్, పూనా, మన్మాడ్ సెక్షన్‌లు ఇందులో వుండవు.

ఇప్పుడు ఈ మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేయడంతో, దేశంలో మొత్తం తొమ్మిది రైల్వేమండలాలు ఏడ్పడివున్నట్లవుతుంది.

ఈ మండలం ఏర్పాటుకోసం ఇప్పటికి 8 సంవత్సరాలుగా దక్షిణ ప్రాంతాలలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆందోళన సాగుతూవచ్చింది.

ఇప్పుడు ఏర్పడిన ఈ మండలానికి బహుశా దక్షిణకేంద్ర మండలం అని పేరుపెట్టవచ్చు.

ఇప్పుడు ఏదో ఒక పద్ధతి ఈ కొత్త మండలం ఇట్లా వుండాలని అనుకున్నట్లుతోస్తున్నది. అయితే ఇంకా దాని పూర్తి స్వరూపం తేలలేదు. క్రమంగా తెల్పబడుతుందనుకుంటాను.

పాక్ దౌత్యఉద్యోగి బహిష్కరణ

విదేశాంగశాఖ ఉత్తరువు: గూఢచార దళంతో ప్రమేయం ఉన్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, డిశంబర్ 17 :

న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్ కార్యాలయంలో రెండవ కార్యదర్శిగా ఉన్న శ్రీ గులాం మహమ్మద్‌ను భారతదేశం నుంచి వెడలిపోవలసినదిగా విదేశాంగ వ్యవహారాల శాఖ ఉత్తరువు చేసింది.

ఒక భారతీయుని వద్దనుంచి రహస్య సమాచారాన్ని సమకూర్చుటంలో యీదౌత్య ఉద్యోగికి సంబంధం ఉన్నట్లు తెలియవచ్చినందువల్ల ఆయనను బహిష్కరించటం జరిగింది.

శ్రీ గులాం మహమ్మద్‌ను 24 గంటల్లో దేశంవిడిచి పోవలసినదిగా కోరుతూ విదేశాంగ కార్యదర్శి శ్రీ సై. డి. గుణదేవా, పాకిస్తాన్ హైకమీషనర్‌కు నిన్న నోటీసు అందజేశారు.

ఆ దౌత్యోద్యోగి, యీ సాయంత్రం న్యూఢిల్లీనుంచి వెడలిపోయినట్లు పాకిస్తాన్ హైకమీషనర్ కార్యాలయం వేడు ప్రకటించింది.

పాకిస్తాన్ దౌత్యఉద్యోగి బహిష్కరణను గురించి, దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా రేపు 18 న పార్లమెంటులో ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

శ్రీ నందా, యీ ఉదయం లోక్‌సభలో చేసిన ప్రకటనలో, ఫలానా దౌత్యకార్యాలయం అని చెప్పలేదుగాని, 'దౌత్య సంబంధమైన అగుచర్య' తీసుకోవటం జరిగిందని తెలియజేసి ఉన్నారు.

విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, మొదట పార్లమెంటుకు తెలియజెయవలసి ఉన్నకారణంచేత, పాకిస్తానీ దౌత్యోద్యోగి బహిష్కరణను గురించి చెప్పటానికి నిరాకరించారు.

పాక్ ప్రతీకార చర్య: భారత దౌత్యఉద్యోగి బహిష్కృతి

కరాచీ, డిశం 17: ఇక్కడి భారత హైకమిషనర్ కార్యాలయంలోని రెండవ కార్యదర్శిని 24 గంటల్లో దేశంనుంచి వెడలిపోవలసినదిగా పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తరువు చేసినట్లు అధికారరీత్యా ప్రకటన జరిగింది.

ఈ దౌత్య ఉద్యోగి అయిన శ్రీ ఆర్. ఎన్. జోషీ, దౌత్యకార్యాలయ సభ్యుని విధులకు ఉచితం కాని అవాంఛనీయమైన కార్యకలాపాలలో పాల్గొంటున్నట్లు పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం ఆరోపించింది. ఈ కార్యాలయం భారత హైకమీషనర్ శ్రీ ఆర్. పార్థసారథిని పిలిపించి యీ సంగతి నివేదించింది.

'నిరాధారమైన ఆరోపణలు'

కరాచీ, డిశం 18: భారత హైకమీషనర్ కార్యాలయంలోని రెండవ కార్యదర్శి శ్రీ ఆర్. ఎన్. జోషీపై పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ఆరోపణలు 'నిరాధారమైనవ'ని విశ్వసనీయ వర్గాలవారు పేర్కొన్నారు.

న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్ కార్యాలయంలో రెండవ ఉద్యోగి శ్రీ గులాం మహమ్మద్‌ను గూఢచారితనంతో సంబంధం కలిగిఉన్నట్లు టెలివిజన్‌మీదట భారత ప్రభుత్వం అయనను బహిష్కరించనందుకు ప్రతీకారంగా పాకిస్తాన్ ప్రభుత్వం శ్రీ జోషీని బహిష్కరించినట్లు కనిపిస్తుందని పరిశీలకులు తెలియజేశారు.

పత్రికలకు న్యూస్‌ప్రింటు

మనూభాయ్ వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 18 : పత్రికలకు న్యూస్‌ప్రింటు కోటాను పెంచవలసిన అవసరం, భారత పాశ్చాత్య పత్రికలసంఘం విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడు లోక్‌సభలో విశదం చేశారు.

ఐ. ఇ. ఎన్. ఎస్. తీర్మానం ప్రభుత్వానికి అందిందని, నిరుడుగూడా దీరు ఇటువంటి తీర్మానాన్నే చేసివున్నారని, అయితే విదేశీద్రవ్యం చిక్కులవల్ల న్యూస్‌ప్రింటు కోటాలను పెంచే అవకాశం అంతగా కన్పించదని,అయినా ప్రభుత్వం వారి అభ్యర్థనను పరిశీలన చేస్తున్నదనికూడా శ్రీ షా వివరించారు.

కోస్తా జిల్లాల్లో 'జవహర్ జ్యోతి'

జనవరి 27 న తేదీనుండి

నెల్లూరు, డిశంబర్ 17: వచ్చే జనవరి 27 న తేదీనుండి ఫిబ్రవరి 15 న తేదీలోగా ఆంధ్రప్రదేశ్ కోస్తాజిల్లాల గుండా మచిలీపట్నంనుండి విశాఖపట్నం జిల్లాగుండాను 'జవహర్ జ్యోతి'ని తీసుకపోతారని, జనవరి 27 న తేదీన ఇచ్చాపురంనుండి జవహర్ జ్యోతిని తీసుకపోతారని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జె. రాధాకృష్ణరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రదేశ్ యువజనకాంగ్రెస్ సంఘానికి ఎన్నికలు నిర్వహించడానికి శ్రీ జె. చొక్కారావును నియమించినందుకు శ్రీ రాధాకృష్ణరెడ్డి కమ్రేడ్‌కు ధన్యవాదాలు వెల్లడించారు.

పాటియాలలో జరుగనున్న అఖిలభారత యువజన కాంగ్రెసుకు ఆంధ్రప్రదేశ్‌నుండి 250 మంది ప్రతినిధులు పోటీయే అవకాశముందిగనుక 250 మంది హాజరు కావలసిందిగా యువజన కాంగ్రెసు ప్రతినిధులకు ఆయన విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

నేషనల్ ట్రాన్సిస్టర్

రూ. 68/- కు మాత్రమే !

అన్ని ట్రాన్సిస్టర్లు జపాన్‌లో తయారు కాబడినవి. శక్తివంతమైన రిసెప్షన్. 2 సంగీతం గ్యారంటీ కలదు. పెద్ద రేడియో సౌకర్యధ్వనించును. మరియు నడుస్తూహాడా సంగీతము వినుటకు వీలుగా హోల్డరు స్ప్రింగుతో సంపబడును. వినుటకు పూర్తిస్థితిలో సంపబడును. మీఆర్డరు వేసే ఇంగ్లీషులో సంపండి.

VERMA & CO., (A.P.M.), Post Box No. 1222, Delhi-6

తెల్ల వెంట్రుకలుండవు

హెయిర్‌డై తో కాదు. పెంటు చేర్చబడిన మా ఆయుర్వేద తలనూనె తెల్లజుట్టును విగనివలాడే నల్లజుట్టుగ చేస్తుంది. ఇది మెదడుకు, కళ్లకు చాలిక్కు. ఒకసారి వాడి చూడండి. మీరు పూర్తిగా సంతృప్తి పొందుతారు. వెల: రు. 10/– పూర్తి కోర్సు రు. 25/–

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaza)

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

No. P/R&R/DR/AEF/64/2

ఆగ్నేయరైల్వేమీద వివిధ డివిజనులలో యీ క్రింద తెల్పబడిన ఉద్యోగములకు దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి. దరఖాస్తు ఫారములను రూ. 2/–లను (గుర్తింపబడిన కాండిడేకులకు, షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగవారికి 50 పైసలు) చెల్లించి ముఖ్యమైన అన్ని రైల్వేస్టేషన్ల నుండి పొంది, దరఖాస్తులో వివరింపబడినట్లుగా వయస్సు, కులము, తెగ, విద్యార్హతలు, అనుభవము మున్నగునాని సర్టిఫికేట్ల యొక్క, అటెస్టుచేయబడిన (పోటో, మరియు ఆఫీసుస్టాంపులను చూపు ఎటెస్టెడ్ కాపీలను) ఇతవరచి, సక్రమముగా ఇంగ్లీషులో పూర్తిచేయబడిన దరఖాస్తులను చీఫ్ పర్సనల్ ఆఫీసర్ (రిక్రూట్‌మెంటు), సౌత్ యీస్టరన్ రైల్వే, 11, గార్డన్ రీచ్ రోడ్, కలకత్తా–43, వారికి "అప్లికేషన్ ఫర్ ది పోస్ట్ ఆఫ్ 'అప్రెంటిస్ అసిస్టెంట్ ఎలెక్ట్రికల్ ఫోర్‌మేన్'" అని పైన వ్రాయబడిన కవరులో 15–1–1965 తేది సా॥ 5–30 గం॥లకు గాని, అంతకుముందుగాగాని చేరునట్లుగా పంపవలెను.

2. ఇప్పటికే ప్రభుత్వోద్యోగములో తాత్కాలికముగ, లేక శాశ్వతముగ నున్న వారి నుండి దరఖాస్తులు తమ ఉద్యోగాధికారి ద్వారా పైచెప్పబడిన అధికారికి పై ముగింపుతేదీలోగా జరగా 15–1–65 తేదీలోగా చేరునట్లుగా పంపవలెను. వారు ఆరీతిగా తమ శాఖాద్వారా దరఖాస్తులను పంపుటలో ఆలస్యము జరుగునని భావించేయెడల వారి దరఖాస్తులను నేరుగా పంపవచ్చును. కాని వారు వారి ఉద్యోగాధికారు లనుండి ఒక నిరాక్షేపణ పత్రమును దాఖలు చేసినమీదటనే (వ్రాతపరీక్ష/యింటర్వ్యూ లకు ప్రవేశ పెట్టబడుదురు. తెల్ల కాగితముపై వ్రాయబడిన అర్జీలను కాపీలు అంగీకరించబడవు.

3. అభ్యర్థులు ఇటీవలనే తీయించుకొన్న ఒక పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫు దరఖాస్తు ఫారంయొక్క నిర్ణీతస్థలంలో అంటించవలెను.

4. అభ్యర్థులు (వ్రాతపరీక్షకు మరియు ఇంటర్వ్యూకు కూడ హాజరుకావలసియుండును.

5. (వ్రాతపరీక్షకు/ఇంటర్వ్యూకు హాజరగు అభ్యర్థులకు వారి నివాసములనుండి రానుపోను భారత రైల్వేలో ప్రయాణమునకు ఉచిత పాసులు యివ్వబడును.

6. అన్ని ఉద్యోగములకును, జీతమునకు అదనముగా నిబంధనలకు అంగీకార యోగ్యమగు సాధారణ ఎలవెన్సులు యివ్వబడును.

7. షెడ్యూలు కులములు/షెడ్యూలు తెగల అభ్యర్థులు అభించకపోయినచో ఆ తెగలకు కేటాయింపబడిన ఖాళీలు, కేటాయింపబడని యితర కులముల అభ్యర్థులచే నింపబడవచ్చును.

8. గరిష్ఠవయఃపరిమితి సడలింపు (ఎ) 5 సంవత్సరములు (i) షెడ్యూలు కులములు షెడ్యూలు తెగల అభ్యర్థులకు (ii) భారత దేశములోని మాజీ సైనిక స్థావరములకు చెంది (సైనిక మీడియంలో విద్యాభ్యాసము చేసిన అభ్యర్థులకు (iii) వృత్తి కోల్పోయిన బోనస్‌పైడ్ స్వర్ణకారులకును, (బి) సిలోన్ నుండి వలసవేయబడిన భారతపౌరుల విషయములో 3 సంవత్సరములును, (సి) యుద్ధకాలములోను తరువాత మిలిటరీ సర్వీసును అయిన కాలమును వడలింపబడును.

9. సక్రమముగా పూర్తిచేయబడని దరఖాస్తులు నిరాకరింపబడును.

టేబిగరీ నెం. I అప్రెంటిస్ అసిస్టెంటు ఎలెక్ట్రికల్ ఫోర్‌మేన్: 30ఖాళీలు (4 షెడ్యూలు కులములకు 2 షెడ్యూల్డు తెగలకు కేటాయింపబడినవి).

వయోపరిమితి:–3 నెలల నుండి 6 నెలల వరకు పొడిగింపబడగల శిక్షణ కాలములో నెలకు రు. 335/–మరియు నిబంధనల ననుసరించి, సాధారణ అలవెన్సులు. శిక్షణ విజయవంతముగా ముగించిన పిమ్మట రు. 335–425/– ఎ. ఎస్. స్కేలులో నియమింపబడుదురు.

వయసు:–20–35 సంవత్సరముల మధ్య.

అర్హతలు:–ఎలక్ట్రికల్ ఇంజనీరింగు నందు థ్రెస్సియేట్ డిప్లమో. డిప్లమో పొందిన పిమ్మట ఒక వర్కింగు పోస్టునందు 3 సంవత్సరముల అనుభవము.

అప్రెంటిస్ తాను రైల్వే అడ్మినిస్ట్రేషన్‌తో 5 సంవత్సరములు పనిచేయకపోయినను, లేక అనివార్యము కాని కారణములు కావివల్ల నయినను అప్రెంటిస్‌షిప్‌నుండి విరమించుకొనకోరినను, లేక యిచ్ఛాపూర్వకముగా గైరు హాజరయినగాని, లేక యితర విధములైన కుయుక్తుల నుపయోగించిగాని, విరమించుకొన ప్రయత్నించినను, యింతేకాక నిబంధనల ననుసరించి అప్రెంటిస్‌షిప్ కాలమందు చెడు ప్రవర్తనకుగాని, లేక ఏదైన వేరమునకుగాని తొలగింపబడినను లేక ఎప్రెంటిస్‌షిప్ పూర్తి అయిన పిదప యివ్వబడిన ఉద్యోగములో చేరుటకు తిరస్కరించినను, లేక ప్రభుత్వముచే లిఖితపూర్వకమైన అనుమతిని పొందకయే ఉద్యోగమునకు రాజీనామా యిచ్చివేసినను — ఆతడు అనులులోనున్న నిబంధనలను అనుసరించి, తన శిక్షణకు అయిన ఖర్చునంతటిని తిరిగి చెల్లించుటకు బాధ్యుడగును.

ప్రతి అప్రెంటిస్‌యును తన అప్రెంటిస్‌షిప్‌ను ప్రారంభించుటకు ముందుగా, తాను పై తెల్పబడిన షరతులను సంతృప్తికరముగా పాటించని పక్షమున తన శిక్షణకు అయిన ఖర్చును, మరియు తనకు చెల్లించబడిన పొమ్ము నంతటిని పై తెల్పబడిన రీతిని తిరిగి చెల్లించునట్లుగా, తానును, స్యూరిటీగా మరియొక బాధ్యుడగు వ్యక్తియు, ఉభయులూ ఉమ్మడిగానూ, విడివిడిగనూ ఒక యిండెమ్నిటీ బాండును వ్రాసి యివ్వవలసియుండును.

శ్రీకృష్ణాటాకీస్, మింట్, మద్రాస్ 21
20–12–64 తేదీ ఆదివారం ఉ॥ 10 గం॥
బాబూ మూవీస్ వారి
'మంచి మనసులు' (తెలుగు)
నాగేశ్వరరావు, సావిత్రి, జానకి, రంగారావు

కృష్ణవేణి (టి. నగర్ బస్ టెర్మినస్)
రోజూ 3-30, 6-30, 9-30 గం.కు
ఈ నంగీమునకు ఉద్రేకపూరితమైన చిత్రము
లారెన్స్ ఆలివర్, షర్లీ ఆన్ ఫీల్డ్ నటించిన
"THE ENTERTAINER"
ది ఎంటర్‌టైనర్ (పెద్దవారికి)
ఎప్పుడు చిత్రింపబడనటువంటి సన్నివేశమైన, ఉద్రేకపూరితమైన ప్రణయ సన్నివేశములు కలిగిన చిత్రము ది ఎంటర్‌టైనర్.
మద్రాసులో మొదటిసారిగా ప్రదర్శింపబడుచున్నది.

20–12–64 ఆదివారం ఉ॥ 10–30కు
మహాకవి కాళిదాసు (తెలుగు)
నాగేశ్వరరావు, శ్రీరంజని నటించినది.

ఇది ఆలోచించారా

మన పిల్లల్ని ఆలోచించి మరీ చదివించాలి. సంపాదనకు వైద్యం ఇంజనీరింగ్, వృత్తి, విద్యలు చాల మంచివి. అందరూ చదవటానికి వీలైన 20 రకాల వైద్య విద్యలు, 32 రకాల ఇంజనీరింగ్ విద్యలు, 84 రకాల వృత్తి విద్యలున్నాయి. మెట్రిక్కు, ఇంటరు, బి.ఏ., యం.ఏ., ఇంట్లో చదువుకొని ప్రయివేటుగా పబ్లిక్ పరీక్షలకు వెళ్లటకు వీలైన కొన్ని విశ్వవిద్యాలయాలు మన దేశంలో ఉన్నాయి. 6 నెలల్లో ఇంగ్లీషు వైద్యులో తర్ఫీదు యిచ్చి గ్రామ వైద్యులుగా తయారు చేయుటకు ప్రతి జిల్లాలోను వసతులున్నాయి. హోమియోపతి, సిద్ధ, యునాని, ఆయుర్వేదాలలో నులభంగా డాక్టర్ని చేసే కేంద్రాలున్నాయి. ఈ వివరాలన్నీ ఎ. యస్. మూర్తి, యం.ఏ. వ్రాసిన 'విద్యాధరిణి' అనే 320 పేజీల పుస్తకంలో పూర్తిగా ఉన్నాయి. మీకు చాలా ఉపయోగించే పుస్తకం. వి. పి. ఖర్చులతో వెల రు. 5/– దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాసే, వి. పి. పోస్టు ద్వారా పంపబడును.

Swastik

యాడికి పంచాయతీ - రీ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు 24–12–64 తేదున సా॥ 4 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని, వారి ఉత్తర్వు పొందినవారిచేగాని సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అదే దినము సా॥ 4–30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ధరావతు చెల్లించనివారి టెండర్లు పైము మీరివచ్చిన టెండర్లు ఆమోదింపబడవు. వివరములు ఆఫీసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును. ఎస్టిమేట్లు ఆఫీసు పనిచేయు కాలములో చూచుకొనవచ్చును.

క్ర॥ నెం.	పని వివరము	ఎస్టిమేటు రు.	ధరావతు రు. పై
1.	దూదేకుల బాబయ్య యింటి వద్దనుండి హిల్డి మాబు యింటి వరకు బండవరువు. ...	800/–	40-00
2.	వడ్ల వరసంపులు యింటి వద్దనుండి బసిలి వెంకటస్వామి యింటివరకు బండవరువు ...	1200/–	60-00
3.	మంగల వెంకటపతి యింటి వద్దనుండి జండే డాకప్ప యింటి వరకు బండ వరువు ...	2200/–	110-00
4.	సిద్ధినాథం మల్లయ్య యింటివద్దనుండి వడ్డె వెంకటస్వామి యింటివరకు బండ వరువు ...	2200/–	110-00
5.	జాటూరు నాగమ్మ యింటి వద్దనుండి చిల్మ కూరు నరసింహయ్య యింటివరకు బండవరువు.	1200/–	60-00
6.	గుర్రాల దాదే సాబ్ యింటి వద్దనుండి లార్ బంద్ హాజిసాబ్ యింటివరకు బండవరువు ...	700/–	35-00
7.	దాసరి అక్కర్డు యింటి వద్ద నుండి వేల్లబో యిన చిన్నరామయ్య యింటివరకు బండవరువు.	850/–	42-50

అనంతపురం జిల్లా
12–12–64

(సం) యస్. గోవిందరాజ్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, యాడికి పంచాయతి.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. BAY/CN/10 తేది 8-12-64

ఈ క్రింద యివ్వబడిన పనులకు వేర్వేరుగా సీలువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్), దక్షిణరైల్వే, బళ్ళారివారిచే కోరబడుచున్నవి.

హోస్‌పేట – గుంతకల్లు మధ్య ప్రత్యేకమైన బ్రాడ్‌గేజి లైను వేయుట – రైల్వే బోర్డువారిచే నెం. 61/W-5/DL/S/18 of 30-5-1963 క్రింద అనుమతింపబడినది.

వ. నెం.	పనియొక్క వివరము	నుమారు లోతువు ఎలువ	కట్టవలసిన ధరావతు సొమ్ము	టెండరు ఫారము ఖరీదు
		రు.	రు.	రు.
1.	మైలు 186/0 నుండి 198/11 మధ్య మైవర్ బ్రిడ్జిల నిర్మాణమునకుగాను మెటీరియల్స్ సప్లయిచేయుట.	15,000/–	375/–	10/–
2.	కొల్లగల్లువద్ద పాసెంజరు ప్లాట్‌ఫారమ్ మరియు పైపు I (4 యూనిట్లు) సిబ్బంది గృహములు నిర్మించుట.	12,000/–	300/–	10/–

గమనిక :–

ఎ. పైపనులు-పూర్తి చేయబడవలసిన కాలము :–

ఒకటవ అయిటము — 2 నెలలు.
రెండవ అయిటము — 4 నెలలు.

బి. టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది : 24–12–64 మ॥ 3–00 గం॥
సి. ధరావత్తు సొమ్ము డిపాజిట్టు చేయుటకు ఆఖరుతేది: 26–12–64 మ॥ 3–00 గం॥
డి. టెండరు అందుకొనుటకు ఆఖరు తేది : 28–12–64 మ॥ 1–00 గం॥
ఇ. టెండరులు తెరువబడు తేది : 28–12–64 మ॥ 3–00 గం॥

గమనిక :– 1. అయిటము 1 కి రు. 75/–, అయిటము 2 కు రు. 60/– వంతున ఈ క్రింద వివరించబడిన కాలవ్యవధి వరకు తమ అధర్లు ఒకేతీరుగా (ఓపెన్‌గా) వుంచవలయునను షరతు పాటించుటకై సెక్యూరిటీ డిపాజిటుగా చెల్లించవలెను. టెండరుదారుడు టెండరు తెరుచుటకు నిర్ణయించిన తేదీకి తరువాత 90 దినముల కాలవ్యవధివరకు టెండరు అధరును ఒకేవిధముగా వుంచవలయును. అనగా టెండరును దాఖలుచేసిన పిమ్మట ఇంజనీర్–ఇన్–చీఫ్ ((ప్రాజెక్టు)/డిప్యూటీ చీఫ్ ఇంజనీరు ((ప్రాజెక్టు))/ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్ ఆఫ్ సదరన్ రైల్వే) వారు ఆమోదించిన విధముగా టెండరు ఒడంబడికలోని నిబంధనలకు వెనుదీయుటగాని లేక, మార్పులు చేయుటగాని చేయని ఒప్పందమునకు కట్టుబడి యుండగలరని భావించి, టెండరు డాకుమెంట్లు టెండరరునకు విక్రయింప/జారీచేయబడుచూ, టెండరు దాఖలుచేయ అనుమతింపబడుచున్నదని టెండరర్లు గ్రహింపవలయును. సదరు ఒప్పందములను పాటించకపోయినను నమ్మతించక పోయినను పై చెప్పబడిన అయిటము 1కి అయిన రు. 75/–న్ను, అయిటము 2 నకైన రు. 60/– న్ను రైల్వేవారిచే భుక్తపరచుకొనబడవచ్చును.

2. అయిటము 1 కి రు. 300/– అయిటము 2 కు రు. 240/–లకు పైన తెలిపిన మొత్తములు చేర్చి అయిటము 1కి రు. 375/– అయిటము 2కు రు. 300/–లు ధరావతు సొమ్ము అగును.

పైన చెప్పినట్లు ఆఖరుతేదికి ముందుగా చీఫ్ కాషియర్, దక్షిణరైల్వే, పార్కు టౌన్ మద్రాసు వారికిగాని లేక డివిషనల్ పే మాస్టర్ మరియు కాషియర్, దక్షిణరైల్వే, హుబ్లీ లేక గుంతకల్లు వారికి గాని ధరావత్తు సొమ్మును ముందుగా కట్టి పొందిన రసీదును తప్పకుండా టెండరునకు జతపర్చి పంపవలెను.

ఇతర వివరములు మరియు టెండరు ఫారములు (ఇతరులకు మార్చరాదు) ఆఫీసు అఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, బళ్ళారి వారినుండి పొందవచ్చును. టెండరు ఫారము పెట్టుటకై వాటి ఖరీదు క్రింద రు. 10/– చీఫ్ కాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు వారికిగాని లేక డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్లు లేక హుబ్లీ వారికి గాని లేక దక్షిణ రైల్వే నందలి యే స్టేషను మాస్టరుకుగాని కట్టిన రసీదును దాఖలు చేసిన యెడల టెండరు ఫారము జారీచేయబడును. టెండరు ఫారములకొరకు చెల్లించు రుసుములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, దక్షిణరైల్వే, కన్‌స్ట్రక్షన్, బళ్ళారివారిచే తీసుకొనబడవు.

క్రీడారంగం

మైసూర్, కేరళలపై ఆంధ్రప్రదేశ్ గెలుపు

భారత పోలీస్ దక్షిణమండల వాలీబాల్ ఛాంపియన్‌షిప్

హైదరాబాద్, డిసెంబరు 17: ఇక్కడి పోలీస్ స్టేడియంవద్ద ప్రారంభమైన అఖిలభారత పోలీసు, దక్షిణమండల వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ పోలీస్, మైసూర్, కేరళలను సునాయాసంగా ఓడించారు.

అఖిలభారత ఖ్యాతిగల పలువురు ఆటగాళ్లతో కూడిన ఆంధ్రజట్టు, మైసూరును 15–3, 15–6, కేరళను 15–4, 15–6 తో అవలీలగా ఓడించారు.

కేరళ 15–3, 15–4 తో పాండిచేరిని, మదరాసు 15–11, 15–12 తో పాండిచేరిని ఓడించాయి.

ఫుట్‌బాల్‌లో ఆంధ్రా పోలీస్ వైఫల్యం

భారత పోలీస్ దక్షిణమండల ఫుట్‌బాల్ టూర్నమెంటులో మదరాసు, ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టును 3–2 గోలులతో ఓడించింది. ఆంధ్రప్రదేశ్ పోలీసులు అనేక సంవత్సరాలుగా దక్షిణమండలం చిరుదాన్నేగాక అఖిలభారత ఛాంపియన్‌షిప్‌నుగూడా గెల్చుకుంటూ వచ్చారు.

ఆట ప్రారంభమైన తరువాత 15 నిముషాల్లోనే మదరాసు రెండుగోలులు సాధించింది. సయ్యద్‌అలీ, కొచ్చు స్వీ ఈ గోలులు కొట్టారు. ఆంధ్రప్రదేశ్ జట్టులో జాల్సికర్, షఫీక్‌లు చెరి ఒకగోలు సాధించి సమఉజ్జీ చేశారు.

గెలుపుగోలును ద్వితీయార్థంలో సంగమలం సాధించారు.

ఇంకో ఆటలో మదరాసు, పాండిచేరి చెరి రెండు గోలులతో డ్రా అయినాయి.

అంతర్విశ్వ విద్యాలయ టెన్నిస్‌కు ఆంధ్రజట్టు

విశాఖపట్నం, డిశంబర్ 17: జనవరి 5 నుంచి 15 వరకు, అణ్ణామలై విశ్వవిద్యాలయంవద్ద జరుగనున్న అంతర్విశ్వ విద్యాలయం టెన్నిస్ టూర్నమెంటుకు, ఆంధ్ర విశ్వవిద్యాలయంనుంచి యీ క్రింది జట్టు ఎన్నికైనారు. ఎం. వెంకటేశ్వరరావు (ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాల), పి. వి. ఎస్. ఎస్. రాజు, (ఆంధ్ర విశ్వవిద్యాలయం), జి. భాస్కర్ సి. ఆర్. రెడ్డి కళాశాల, ఏలూరు), దివాకర రెడ్డి ('ఆంధ్ర వైద్యకళాశాల) : స్టాండ్ బైలు : టి. రాంబాబు, (చీరాల కళాశాల) ఎం. వెంకటేశ్వరరావు కెప్టెన్‌గా నియమితులైనారు. భీమవరం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నారాయణమూర్తి, జట్టు మేనేజరు, శిక్షకుడుగా వెళ్తున్నారు.

అంధ్రా, హైదరాబాదుల రంజీట్రాఫీ క్రికెట్ పోటీ

హైదరాబాద్, డిశం 17: దక్షిణమండలం రంజీట్రాఫీ క్రికెట్ పోటీలో ఆంధ్రతో ఆడనున్న హైదరాబాద్‌జట్టుకు ఎం. ఎల్. జైసింహా నాయకత్వం వహిస్తారు. ఈ పోటీ డిశంబర్ 25, 26, 27 తేదీలలో విశాఖపట్నంవద్ద జరుగుతుంది.

హైదరాబాద్‌జట్టు : ఎం. ఎల్. జైసింహా (కెప్టెన్), అబ్బాస్ అలీబేగ్, హబీబ్ అహ్మద్, వెంకటేష్, వి.జైరామ్‌మజహర్‌అలీబేగ్, సుల్తాన్ సలీమ్, గోవిందరాజు, అబిద్‌అలీ, ఛఫీకర్, కలీముల్‌బాక్, జి. లక్ష్మణ్ (12 వ మనిషి); అగిత్ మోహన్, సబీర్ (రిజర్వులు).

హైదరాబాద్ టెస్టు : ఆకాశవాణి ప్రసారం

మదరాసు, డిశంబరు 17: భారత్, సింహాలమధ్య, డిశంబర్ 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌వద్ద జరుగనున్న రెండవ క్రికెట్ టెస్టును ఆకాశవాణి మదరాసుకేంద్రం ప్రసారంచేస్తుంది. ఈ వ్యాఖ్యానాన్ని 416.7 మీటర్లపై ఉదయం 10–25 నుంచి 12–30 వరకు, సాయంత్రం 3–30 నుంచి 5–05 వరకు వినవచ్చు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, డిశంబర్ 17 : మార్చి నాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	31.50
ముగింపు ధర	31.51

ASCAI

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్‌క్రిట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షావాచా రోడ్, బొంబాయి-1.

మద్రాసు–నాగపట్నం/స్ట్రెయిట్స్
S.S. "మహమ్మది"

తేదీ 8-1-65 న మద్రాసు నుండియు, తేదీ 9-1-65 న నాగపట్నం నుండియు పై నౌక బయలుదేరును.

ఇతర వివరములకు ఏజెంట్లలో సంప్రదించండి:

ఏజెంట్లు :
జే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, రంగిచెట్టి వీధి, మద్రాసు–1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

వండుకతాల, నాగపట్నము.
ఫోన్: 72 తంతి: 'SHIPINDIA'

మదరాసు వార్తలు

పోలీసుకాల్పులు : ఐ. జి. సర్క్యులరు

మద్రాస్, డిసెంబరు 17 : సభ్యమైనంత వరకు తుపాకీకాల్పులకు దిగవలదని నలహాఇస్తూ పోలీసులు అందరికీ ఇన్‌స్పెక్టరు జనరలు ఒక సర్క్యులరు పంపారు. ఈ సంవత్సరము మూడు సందర్భాలలో పోలీసుకాల్పులుజరిగాయి.

యువజన కేంద్రం

మద్రాస్, డిసెం 17 : కే. శి, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. రాజగోపాల్ స్మారక చిహ్నముగా ఒక యువజన కేంద్రమును స్థాపించదలచారు. ఈ సంఘం ప్రారంభోత్సవం జనవరి 26 న సత్యమూర్తి భవన్‌లో జరుగుతుందని రాజగోపాల్ స్మారకసంఘం వారి ప్రకటన తెలుపుతోంది.

స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల సమ్మె నోటీస్

మద్రాస్ డిశంబర్ 17 : స్టేట్ బ్యాంక్ మద్రాస్ వర్కిల్ ఉద్యోగుల సంఘం ఈ నెల ఖరు లోగా తమకొర్కెలకు అంగీకరించక పోతే సమ్మె చేయాలని నిశ్చయించారు. ఓవర్ టైము పనిని వెంటనే మానివేయవలసిందిగా సభ్యులను కోరారు. రిక్రూట్ మెంటు కు న్యాయమైన మార్గము అనుసరించాలని, కార్మిక వ్యతిరేకవర్గములను విరమించాలని, బ్యాంక్ అవార్డును సక్రమంగా అమలు జరపాలని, మేనేజ్‌మెంట్‌కు సమర్పించిన నివేదికలో ఉద్యోగులు కోరారు.

అంతరరాష్ట్ర వైజ్ఞానికి బృందాల పర్యటనా పథకముక్రింద ఆంధ్రప్రదేశ్ నవీనాలయం వైజ్ఞానిక బృందము డిసెంబరు 22 నుండి జనవరి 10 వరకు రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటిస్తారు. ఆంధ్రప్రదేశ్ వైజ్ఞానిక బృందము బోధ్‌పూర్, ఉదయపూర్, జైపూర్, (రాజస్థాన్) భుజ్, మోర్వీ, నడియాడ్, నవసారి (గుజరాత్) లలో 'అలెగ్జాండర్' అనే నాటకమును ప్రదర్శిస్తారు.

* * *

ఆంధ్రా పైంటిఫిక్ కంపెనీ కార్మికులు, యజమానులమధ్య ఏర్పడిన తగాదాను ప్రభుత్వము పరిష్కారము నిమిత్తము హైదరాబాదులో ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు పంపారు.

కంపెనీల అక్రమ వ్యవహారాల అదుపు

సవరణ బిల్లుకు కృష్ణమాచారి సమర్థన: మరింత జటిలం చేస్తుందని మసానీ వాదం

న్యూఢిల్లీ, డిశంబరు 17 : కంపెనీల (రెండవ సవరణ) బిల్లును, కంపెనీల రంగంలో మరింత సామర్థ్యాన్ని పెంపొందించటానికి ఉద్దేశించిన చర్యగా పేర్కొంటూ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో దానిని సమర్థించారు.

కంపెనీల కార్యకలాపాలను గురించి పెట్టుబడులు పెట్టేవారికి, ఋణదాతలకు, సామాన్య ప్రజలకు, ప్రభుత్వానికి సమగ్రమైన సమాచారాన్ని వెల్లడించటానికి యీ బిల్లు తోడ్పడుతుందని ఆయన చెప్పారు.

పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ సభ్యుడు అయిన శ్రీ ఆర్. ఆర్. మొరార్కా, స్వతంత్రపార్టీ నాయకుడు ఆశీ ఎం. ఆర్. మసానీ, యీ బిల్లును విశితంగా విమర్శిస్తూ, యీ బిల్లు కంపెనీల రంగంలో నవిని మరింత జటిలంచేసే 'కఠిన చర్య' అన్నారు.

"అక్రమ చర్యలను" నిరోధించేందుకుగాను వివియన్‌బోస్ సంఘము, దఫ్తరీ–శాస్త్రి సంఘము చేసిన సిఫార్సులను అమలు జరుపటానికి ప్రతిపాదించబడిన యీ బిల్లును యివ్వడు పార్లమెంటు సంయుక్త సంఘానికి నివేదిస్తారు. తమసారి పార్లమెంటు సమావేశమైన మొదటివారంలో యీ సంఘం నివేదికను సమర్పిస్తుంది.

సంయుక్త సంఘానికి నివేదించేందుకుగాను శ్రీ కృష్ణమాచారి ప్రవేశపెట్టిన యీ బిల్లును సభ నేడు కొంతవరకు చర్చించింది. శ్రీ మొరార్కా, శ్రీ మసానీలుకాక యింకో యిద్దరు సభ్యులు–ఎస్. ఎస్. వి. నాయకుడు శ్రీ ఎస్. ఎస్. ద్వివేది, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ చర్చలో పాల్గొన్నారు.

శ్రీ బెనర్జీ మాట్లాడుతూ, కంపెనీలలో 'అక్రమపాలన', 'తప్పుడు వ్యవహారాలు' యింకా కొనసాగుతునే ఉన్నాయనీ, యిలాంటి దుర్వర్తనలను వ్యవహరించటానికి గట్టిచర్యలు అవసరమనీ వాదించారు.

ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి, యీ బిల్లుయొక్క సవిస్తరమైన స్వరూపాన్ని వివరించారు. 'బ్లాంకు' బదిలీలు, కంపెనీలమధ్య పరస్పరం అప్పులు, స్వాధీనపు ఎత్తుగడలు మొదలైన అక్రమాలను నిరోధించి, కంపెనీయొక్క నిజమైన సామర్థ్యాన్ని, స్వభావాన్ని బహిర్గతం చేయటానికి వీలుగా ఆడిట్ నివేదికలో ఎక్కువ సమాచారాన్ని అందచేయాలని ఈ బిల్లు కోరుతుంది.

దేశీయ, విదేశీ పెట్టుబడులు రెండింటి మీద ఈ బిల్లు ప్రతికూలప్రభావాన్ని కలిగిస్తుందని శ్రీ మసానీ నిమర్శించారు. కంపెనీ చట్టంలాంటి ప్రాథమిక చట్టాలను తరచు సవరించుకుంటూ పోవటం, తప్పవడ్డలి అన్నారు.

శ్రీ మసానీ సూచనను ఆర్థికమంత్రి ప్రతిఘటిస్తూ, కంపెనీచట్టంలాంటి క్రమబద్ధంచేసే శాసనాలను, దేశయొక్క పరిణామాత్మకమైన ఆర్థిక, పారిశ్రామిక వాతావరణానికి అనుగుణంగా తలచేటట్లు ఎప్పటికప్పుడు తగువిధంగా మార్చవలసి ఉన్నదని విదితంచేశారు. దేశంలోని వివిధ వాణిజ్య మండలులు 'స్టాక్ ఎక్స్ఛేంజిలు' మొదలైన వ్యాపారసంస్థలనుంచి అందిన రకరకాల సూచనలను పార్లమెంటు సంయుక్త సంఘం పరిశీలనకు సమర్పిస్తామని ఆర్థికమంత్రి వాగ్దానం చేశారు.

ఈ బిల్లుయొక్క త్రివిధ లక్ష్యాలను శ్రీ కృష్ణమాచారి యీ క్రిందివిధంగా వివరించారు.

1. వివియన్‌బోస్ సంఘము, దఫ్తరీ–శాస్త్రి సంఘము–యీ రెండుసంఘాల సిఫార్సులను అమలు జరపటానికి.

2. కంపెనీల రంగంలోని అక్రమచర్యలు, మోసకృత్యాలను వ్యవహరించటంలో 'ఆడిట్', మరింత సమర్థంగా జరిపించటానికి, కంపెనీల వ్యవహారాల ద్వారాకు సంబంధించిన అంశాలను పటిష్టం చేయటానికి, ప్రభుత్వానికి తగినంత ప్రయోజనం లేకుండా, ప్రస్తుతం కంపెనీలకు భారంగా ఉన్న కొన్నివిధాన సంబంధమైన వ్యవహారాలను మగమంచేయటానికి, యీ బిల్లును సంకల్పించినట్లు ఆర్థికమంత్రి చెప్పారు.

వ్యాఖ్యానించటంలో చిక్కులు కలిగినున్న మూల శాసనంలోని కొన్ని దోషగుణను తొలగించేందుకుగూడా యీ బిల్లు కృషిచేస్తుంది.

కమ్యూనిస్టు పార్టీ మహాసభ

కార్యక్రమం ముసాయిదాపై ప్రాథమికచర్చ సంపూర్తి

బొంబాయి, డిసెంబర్ 15 : భారత కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభలో నేడు పార్టీ కార్యక్రమం ముసాయిదాపై ప్రాథమిక చర్చ ముగిసింది.

పార్టీ జాతీయసమితి తయారుచేసిన ఈ ముసాయిదాను ఇక మహాసభకు హాజరు అవుతున్న ప్రతినిధులలో నాల్గవ వంతుమందితో ఏర్పడే ఒక సంఘం పరిశీలించుతుంది. అటు పైన దానిని మహాసభ ఆమోదానికి సమర్పించుతారు.

ప్రాథమిక చర్చలో వివిధరాష్ట్ర పార్టీలు ప్రతినిధులు, శ్రీ యు తు లు పి. సి. జోషి, మోహన్ కుమారగమంగళం, హిరేన్‌ముఖర్జీ, తిమ్మారెడ్డి, నారాయణదేశాయ్, ఇంద్రజిత్ గుప్త ప్రభృతి ప్రముఖులు పాల్గొన్నారు. అధ్యక్షుడు ఎస్. ఎ. డాంగే చర్చను ముగించుతూ, వామపక్ష ముఠాతత్వానికి దక్షిణపక్ష అవకాశవాదానికీ కూడా దూరంగా ఉండవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటించారు.

మహాసభలో ఉపన్యసించిన పరదేశీ సుప్రాధాన ప్రతినిధులు అంతా అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీల, కార్మిక పార్టీల మహాసభ జరగవలసిన అవశ్యకతను నొక్కాణించారు. ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఎటిన్ ఫాజోన్, కెనెడా కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి నార్మన్ స్పీడ్, అమెరికా కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి క్లాడి లైట్‌ఫుట్, యుగోస్లావియా కార్మికసంఘం ప్రతినిధి క్రెష్టో,

నాంపల్లిలో బాలిక హత్యానేరం

నేరస్థునికి యావజ్జీవ ఖయిదు

హైదరాబాదు, డిసెంబరు 16: గౌసియా బేగం (18) అనే బాలికను హత్యచేసినదీ చెప్పి ఫిఫ్‌సిటీ మాజస్ట్రేటు, అడిషనల్ సెషన్సుజడ్జి శ్రీ గురుమూర్తిరావు సోమవారం నాడు యూసఫ్ (25) కు యావజ్జీవఖయిదు శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం సమర్థించి నేరస్థుడు తనను వివాహం కలుకోవటానికి గౌసియా బేగంను వత్తిడిచేసినట్లు, అయితే ఆ బాలిక, ఆమె తల్లిదండ్రులు వివాహానికి వందనన యూసఫ్ ఉత్తరిక్కుడై సెప్టెంబరు 25 నాడల్లి దర్గాదగ్గరవున్న ఇంట్లో ప్రవేశించి బాలికను పొడిచి చంపినట్లు తెలుస్తోంది. ఆ తరువాత నేరస్థుడు స్వయంగా పోలీసులకు స్వాధీనమయ్యాడు.

డిప్యూటీ కమిషనర్ శ్రీ రామచంద్రారెడ్డి, అసిస్టెంటు కమిషనర్ శ్రీ ఆల్తాఫ్ అహమ్మద్‌ల ఆజ్ఞమేరకు సీ. క్రైం ఇన్‌స్పెక్టరు ఉద్దాంరెడ్డి కేసును దర్యాప్తు చేశారు.

గ్రామాలకు విద్యుత్ శక్తి సౌకర్యాలు

నాల్గవ ప్రణాళిక లక్ష్యం

న్యూఢిల్లీ, డిశం 16: నాల్గవ ప్రణాళికాలంలో మొత్తంమీద ప్రతిరాష్ట్రంలోను 20 శాతం గ్రామాలకు విద్యుత్‌సౌకర్యాలు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అలోచనలు జరుగుతున్నాయి.

ఇందుకోసం, ప్రతిరాష్ట్రానికి, విద్యుచ్ఛక్తి వినుబులూటు ఇతర సౌకర్యాలు ఆధారం చేసుకొని, కార్యక్రమాలు సిద్ధం చేయబడతాయి. ఆ తర్వాత కేంద్రజలవిద్యుత్ సంఘం ఉద్యోగుల బృందం ప్రతిరాష్ట్రానికివెళ్లి ఈ కార్యక్రమాలను ఖరారు చేస్తుంది. ఈ కార్యక్రమాల మూసాయిదాలు రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతూనే తయారుచేయబడతాయి.

వచ్చే 5 ఏళ్లలోను, మరో లక్షగ్రామాలకు విద్యుత్ సౌకర్యాలను సమకూర్చడం ఈ కార్యక్రమాల ఉద్దేశం అని తెలుస్తున్నది.

కేంద్రజలవిద్యుత్‌శాఖ గ్రామాలకు త్వరిత గతిని విద్యుత్ సౌకర్యాలను సమకూర్చాలని యోచన చేస్తున్నది.

సంతాన నిరోధానికి కేరళ ఔషధం

న్యూఢిల్లీ, డిశంబర్ 17: సంతాన నిరోధానికిగాను కేరళలో అట్టడిలోని ఆదివాసులు వినియోగిస్తున్న ఔషధాన్ని గూర్చి పరిశోధనకోసం సేకరించడం జరుగుతున్నదని డా. నయ్యర్ లోక్‌సభలో శ్రీ పి. ఆర్. చక్రవర్తి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

డిశంబర్ 14 న న్యూఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగించి నప్పటి చిత్రం. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన దేశీయాంగమంత్రి శ్రీ నందాను ప్రధానికి ఎడమవైపున, అహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంను కుడివైపున చూడవచ్చు. (యు. పి. ఐ.)

గ్రామాలలో పర్యటన

మంత్రులకు శాస్త్రి సూచన

న్యూఢిల్లీ, డిశంబర్ 16: తమ విద్యుక్త విధులకు భంగం కల్గకుండా చూసుకుంటూ మంత్రులు అడపా దడపా గ్రామాలకుపోయి పర్యటన జరుపుతూవుండటం బాగుంటుందని ప్రధానమంత్రి సూచించివున్నారు.

ప్రధానమంత్రి ఈ సూచన సోమవారం సంవరకు అనులు జరుపబడుతున్నదని దేశీయాంగ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ పాణీ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

శాస్త్రికి అభినందన గ్రంథం

లలితకళాకేంద్రం సంకల్పం

లక్నో, డిశం 16: ప్రధానమంత్రి శ్రీ శాస్త్రికి ఆయనవచ్చే జన్మదినం రోజున అభినందన గ్రంథాన్ని ఒకదాన్ని బహూకరించాలని భారత లలితకళా కేంద్రంవారు సంకల్పించారు.

1965 అక్టోబరులో తిరిగి శాస్త్రి జన్మదినం వస్తుంది. ఈ గ్రంథంలో దేశంలోని పెద్దల వ్యాసాలు, విదేశాలలోని పెద్దల వ్యాసాలు వుంటాయి. పద్యాలుకూడా వుండవచ్చు.

ఇందుకోసం ఈకేంద్రంవారు చౌధురి కాని నిహాల్‌సింగ్ అధ్యక్షుడుగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

కల్యాణీ రిజర్వాయర్

తిరుపతి, డిశం 16: కల్యాణి రిజర్వాయర్‌కు సంబంధించిన ఏర్పాట్లను గురించి దేవాదాయశాఖామాత్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య దేవస్థానం అధికారులతోను తిరుపతి పురపాలక సంఘాధికారులతోను చర్చిస్తారని తెలుస్తున్నది. (స్వ. వి)

రక్షణ సామర్థ్యం, వ్యూహాలకు విఘాతం ఏమీ వుండదు

రెండు ఆర్డినెన్సు ఫ్యాక్టరీల నిర్మాణం విరమణపై విమర్శలకు రక్షణ ఉత్పత్తిమంత్రి జవాబు

న్యూఢిల్లీ, డిసెంబరు 17:

పంచవర్ష రక్షణ ప్రణాళిక ప్రకారం నెలకొల్పవలసిన ఆరు ఆర్డినెన్సు ఫాక్టరీలలో రెండింటిని తగ్గించుకోవాలన్న నిర్ణయంవల్ల దేశ రక్షణ సన్నద్ధతకుగానీ, వ్యూహాలకుగానీ భంగం ఏమీ కలుగదనీ, మన అవసరాలను ప్రభుత్వం ఎంత మాత్రం అలక్ష్యం చేయటంలేదనీ రక్షణ ఉత్పత్తిమంత్రి ఎ. ఎం. థామస్ నేడు లోక్‌సభలో వక్కాణించారు.

దేశరక్షణకు అవసరమైన సమస్త సాధనసంపత్తినీ ఉత్పత్తి చేయటానికీ, లేదా తెప్పించుకోవటానికీ ప్రభుత్వం వాస్తవిక దృష్టితో యుద్ధానికి సన్నద్ధం కావాలనేభావంతోసకలఏర్పాట్లూ చేసిందనీ, సకల ప్రయత్నాలూ చేస్తున్నదనీ శ్రీ థామస్ ఉద్ఘాటించారు. తగ్గించ నిశ్చయించిన రెండు ఫ్యాక్టరీల నిర్మాణానికి 60 కోట్ల రూపాయలు కావలసివచ్చే పనీ, వాటిలో తయారుచేయదలచిన ప్రేలుడుపదార్థాలు మొదలైన వాటిని తక్కువఖర్చుతో దిగుమతిచేసి నిలవచేసుకోవటం సముచితం అనిపించిందనీ ఆయన చెప్పారు.

ఈవిషయమై ప్రభుత్వనిర్ణయాన్ని ప్రతికూలక్కాలవారు తీవ్రంగా విమర్శించివున్న సంగతి తెలిసిందే. శ్రీ థామస్ ఆ విమర్శలకు జవాబుచెబుతూ ఇంకా ఇట్లా అన్నారు: ఈరెండు ఫ్యాక్టరీల నిర్మాణానికి అంచనావేసిన ఖర్చులో 21 కోట్లకు విదేశీద్రవ్యం అవసరం అయేది. ఇప్పుడు ఆయావస్తువుల దిగుమతికి 8 కోట్ల రూపాయల విదేశీ ద్రవ్యాన్ని ప్రత్యేకించాము. వాస్తవానికి ఈఫ్యాక్టరీలను నిర్మించబోవటంలేదన్న నిర్ణయం గురించి ఇక్కడ చెప్పవలసినవసరంలేదు. ఎందుచేతనంటే అందువల్ల మన రక్షణసన్నద్ధతలోగానీ, వ్యూహాలలోగాని వచ్చేతేడా ఏమీలేదు. కాని లోగడసభలో వెల్లడించిన కార్యక్రమంలో మార్పుచేశామని కాబట్టి దానిని తెలపటం భావ్యమని ఎంచాము.

ప్రేలుడువస్తువులు మొదలైనవాటిని అధికంగా తెప్పించి నిలవచేయటానికి ఏర్పాట్లు చేసినమీదటనే ఈ ఫ్యాక్టరీలను 'ప్రస్తుత' పథకంనుంచి తగ్గించటానికి నిశ్చయించాము. ఇందులో బేధర్వా ఏమీలేదు. అమెరికానుంచి దేశమంతటే విదేశీద్రవ్యం మొదలైనవాటి బాధలేమీలేకుండా ఏ కార్యక్రమాన్ని అయినా కొనసాగించుకోగలదు. కాని మనం రక్షణ ఉత్పత్తికీ తగుప్రాముఖ్యం ఇస్తూ అర్థికాభివృద్ధి అవసరాలనుకూడా చూసుకోవలసి ఉంది. ఎందుచేతనంటే అర్థికాభివృద్ధి కుంటుపడితే రక్షణసామర్థ్యం దెబ్బతినుంది.

ఈ విషయమై మనం సంప్రతించిన అమెరికన్ ప్రతినిధులుకూడా, ఈ ఫ్యాక్టరీలకు పెట్టే పెట్టుబడీ, వాటి ఉత్పత్తి శక్తిదృష్ట్యా వీటినిర్మాణం అవసరమనే సలహా ఇచ్చారు. శాంతిసమయంలో వీటిని పౌర అవసరాలకు వినియోగించుకొనే అవకాశం వుండదనేదికూడా ఆలోచించబడింది.

వీటిని విరమించటంవల్ల మన ఆయుధాల ఉత్పత్తిగానీ, మందుగుండు ఉత్పత్తిగానీ ఎంత మాత్రం కుంటుపడదు. అదనపు ఉత్పత్తి సామర్థ్యాన్ని సమకూర్చుకోవటంమాత్రమే విరమించబడుతున్నది. అవాంతరపరిస్థితికి పూర్వమే ఇదే మాదిరి ప్రేలుడు వస్తువులూ వగైరా ఉత్పత్తిచేయటానికి భందారాలో నిర్మించ నుమకట్టిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ తయారై ఎన్నిండి ఉత్పత్తి ప్రారంభించబడుతున్నది. ఇప్పుడు ఉన్న ఇతర ఫ్యాక్టరీలలో కూడా ఈ వస్తువుల ఉత్పత్తిని అధికంచేసే ఆలోచనకూడా వుంది.

మిగతా నాలుగు ఫ్యాక్టరీల నిర్మాణంలో ఆలస్యం జరిగితే అది అనివార్య కారణాలవల్లనే. అయినా వారన్‌గాం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ అంతర్భరితంగా నిర్మింపబడటం అమెరికాప్రభుత్వ ప్రశంసలకూడా పొందింది. పాత ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో కొత్త యంత్ర సాధనాలు అమర్చేందుకుకూడా పథకంవేశాము. ఇందుకు 30 కోట్లరూపాయల ఖర్చువుంటుంది.

ఈ సందర్భంలో ఈ ఫ్యాక్టరీలలో పని చేసే చేలాది కార్మికుల కార్యదీక్షను ప్రశంసించాలి. అవాంతరపరిస్థితి ఏర్పడినతర్వాత వారు ఉత్పత్తిని నాలుగింతలు అధికంచేశారు.

కల్తీకి ఒక కొత్త కారణం

న్యూఢిల్లీ, డిసెంబరు 17: చౌకవస్తువులకోసం ప్రజలు ఎగబడుతూవుండటం, చౌకవస్తువులను వాంఛించడంవల్లనే ఆహారపదార్థాలను కల్తీచేసే వర్తకులు అమ్మవలసివస్తున్నదని నేడు రాజ్యసభలో ఒక సభ్యుడు అన్నారు.

ఈ సభ్యుని పేరు శ్రీ సత్యవ్రత సిద్ధాంతాలంకార్. ఈయన నియమిత సభ్యుడు. 1964 కల్తివిరోధం బిల్లు మీద మాట్లాడుతూ తగిన ధరలు చెల్లించడానికి ప్రజలు ఇష్టపడటం లేదని, చౌకసరుకులను వాంఛించడం జరుగుతున్నదని, అందువల్ల వర్తకులు సరుకును కల్తీ చేయవలసివస్తున్నదని ఆయన అన్నారు.

ప్రజలలో ఈ వైఖరి మారాలన్నారు.

భూటాన్ విద్రోహుల విషప్రచారం

ఇంకా సాగుతున్నవైనం

థింపూ, డిశంబర్ 17: భారత దేశంపై, ఇక్కడకు చేరిన భూటాన్ విద్రోహులు ఇంకా విషప్రచారాన్ని సాగిస్తూనే వున్నారని. నేపాల్ మంత్రి మండలి అధ్యక్షుడు భారతరాయబారికి ఇచ్చిన హామీ ఏమీ పని చేస్తున్నట్లు కన్పించడంలేదని తెలియవస్తున్నది.

ఈ విద్రోహులు నిన్న పత్రికా విలేకరులతో ఇంకో గోష్ఠి జరిపారు. ఒక కరపత్రాన్ని పంచిపెట్టారు. ఈ అన్ని సందర్భాలలోను పాత ఆరోపణలే తిరిగి ఏకరువు పెట్టబడినాయి. తమవద్ద ఇంకా చాలా రహస్యాలు వున్నాయని, అయితే భారతదేశం, భూటాన్ సత్సంబంధాలను కాంక్షించి వాటిని తాము బయటపెట్టడంలేదని ఈ విద్రోహులలో ఒకరు అన్నారు.

భారత వ్యతిరేక ప్రచారం చేయవద్దని నేపాల్ ప్రభుత్వం తమ్ము కోరలేదనికూడా వీరిలో ఒకరు జెప్పారు.

ఇతర దేశాలతో భూటాన్ సూటి సంబంధాలను పెట్టుకొనడం తగునని, శ్రీ నెహ్రూ బ్రతికివున్న రోజుల్లో అప్పటి ప్రధాని దోర్జీ ఆయనతో ఈ విషయం ప్రస్తావించి వున్నారని కూడా ఈ విద్రోహులలో ఒకరు అన్నారు.

ఢిల్లీలో ఈ ప్రచారంపై వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. ఇక్కడ ఎవరు ఈ ప్రచారాన్ని ఖాతరుచేయడంలేదు. అయితే ఇది దుర్మార్గమైన ప్రచారంగామాత్రం భావించబడుతున్నది.

దంతేవారా-భద్రాచలం రైలుమార్గం ప్రాజెక్టు

సర్వేకు 22 లక్షలు అంచనా: లోక్‌సభలో పద్దు ఆమోదం

న్యూఢిల్లీ, డిశంబరు 18: లోక్‌సభ నేడు రు.10,000ల రైల్వే అనుబంధ పద్దుకు అనుకూలంగావోటుచేసింది. దంతేవారా నుండి భద్రాచలంకు నిర్మించనున్ని కొత్త రైలుమార్గం విషయంలో ప్రాథమికఇంజనీరింగ్ పనులు జరపటానికి స్థలనిర్ణయం, ట్రాఫిక్ సర్వేలకు సూచన ప్రాయమైన కేటాయింపు ఈ మొత్తం.

ఈ రైలుమార్గం సుమారు 161 మైళ్ళపొడవున ఉంటుంది. సర్వేకు దాదాపు రు 22 లక్షలు ఖర్చవుతాయని అంచనా.

ఈ పద్దుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ షాంనాథ్ బైలదిళ్ళలోని ఇనుము, కొత్తగూడెంలోని బొగ్గునిధులు, ఇంద్రావతి, గోదావరిదుంజలవిద్యుత్‌శక్తి, ఈ ప్రాంతంలో పరిశ్రమలను ఏర్పాటుచేసే ఒక ప్రాంతీయ పారిశ్రామిక కేంద్రాన్ని తయారు కావించటానికి వీలిస్తున్నాయని చెప్పారు. కాని రైలురవాణా సదుపాయాలు లేనంతగా లేకపోతే పరిశ్రమల స్థాపన సాధ్యంకాదని అందువల్ల ఈ ప్రాజెక్టును తలపెట్టామని ఆయన తెల్పారు.

కాస్టిక్ సోడా పరిశ్రమకు రక్షణ తొలగింపు

జనవరి 1 వ తేదీనుండి

న్యూఢిల్లీ, డిశంబర్ 15: కాస్టిక్ సోడా పరిశ్రమకు 1965 జనవరి 1 వ తేదీనుండి రక్షణను ఉపసంహరించటానికి భారతప్రభుత్వము నిశ్చయించింది. అయితే వస్త్రతంతు ఉన్న చిట్టబట్టల్లమైన సుమంకు తేలు 70 శాతం అడ్‌వాలెం (ఫిషరెన్నియల్), 80 శాతం అడ్‌వాలెం (స్టాండర్డు) కొనసాగుతాయని అధికారికంగా ప్రకటింపబడింది.

రాజధాని వార్తలు

జనవరి 1 న శలవు

హైదరాబాద్, డిసెంబరు 17: లోగడ ప్రకటించిన పుత్రర్వులను సవరించి ప్రభుత్వము జనవరి 1 తేదీని సాధారణ శంపుదినముగా ప్రకటించారు.

'ఆంధ్రపదేశ్‌లోగాంధీజీ' సంకలనం

హైదరాబాద్, డిసెంబరు 17: "ఆంధ్రప్రదేశ్‌లో గాంధీజీ" సంకలన సంభూతుడు డా. బూర్గుల రామకృష్ణారావు సమగ్ర రచా సేకరణలో సమాకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

* * *

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ మధ్యాహ్నం సుంజీరా నీటిపథకము, వాటరువర్క్సును తనిఖీచేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగూడా ముఖ్యమంత్రితో వున్నారు.

* * *

నైతిక, సాంఘిక ఆరోగ్యసంఘం ఆంధ్రప్రదేశ్ బ్రాంచికి శ్రీమతి కె. రాజమ్మ బ్రహ్మానందరెడ్డిని అధ్యక్షురాలుగా ఎన్నుకొన్నారు. శ్రీమతి హమీదలీఫ్, డా. రమేష్ గాంధీ, శ్రీ సి. హెచ్. శాస్త్రి ఉపాధ్యక్షులుగాను, శ్రీమతి ప్రేమలతాగుప్త కార్యదర్శిగాను, శ్రీమతి సి. సరస్వతీరావు జాయంటు కార్యదర్శిగాను శ్రీ వి. జి. పన్నాల్కర్ కోశాధికారిగాను ఎన్నికైనారు.

శ్రీయుతులు పి. ఎస్. ఆర్. ఆంజనేయులు, యం. ఎ. షహీన్, సి. ఆర్. రెడ్డి, బి. రామచంద్రరావులను కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకున్నారు.

పంచాయతీస్థాయిలో కుటుంబ సంక్షేమ ప్రచారం

హైదరాబాద్, డిసెంబరు 17: పంచాయతీస్థాయిలో కుటుంబ సంక్షేమప్రచారము జరిగే పథకమొకటి పరిశీలనలో వున్నట్లు పంచాయతీరాజ్య శాఖకార్యదర్శి శ్రీ కృష్ణస్వామి అయ్యంగార్ తెలియజేశారు. సుల్తాన్ జహాన్ బి. యం. ఎ హాల్లో జరిగిన కుటుంబ సంక్షేమవారం పుత్సవానికి శ్రీ కృష్ణస్వామి అధ్యక్షతవహించారు.

రాయబారి కార్యాలయం సోవియట్ ఉత్తర్వు

మాస్కో, డిసెంబర్ 17: మాస్కోలోని కాంగోరాయబారి కార్యాలయాన్ని మూసివేయవలసిందిగా సోవియట్ రష్యా ఉత్తర్వుచేసింది.

ఈ కార్యాలయం నడికూడిన పనులు జరుపుతున్నట్లు రష్యా అలోచించింది.

ఇందుకు వ్యవధి అంటూ ఏమీ ఏర్పాటు చేయబడలేదు. కాని వారంరోజుల్లో ఇక్కడ నుంచి కాంగోరాయబారి వెళ్లిపోతారని తెలుస్తున్నది.

అయితే ఇప్పుడు ఈ చర్యవల్ల ఈ రెండు దేశాలమధ్య దౌత్య సంబంధాలకు విచ్ఛిత్తి ఏర్పడటంలేదు.

సహకార సంఘాలకు అప్పజెప్పబడినదని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ ఏడాది కనీసం 60 వేల టన్నుల బియ్యం ఆహారధాన్యాల వ్యాపార సంస్థకు సరఫరా చేస్తామని రాష్ట్ర సహకార సంఘాల సరఫరాల రాష్ట్ర మార్కెటింగ్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ విజయ భాస్కర రెడ్డి హామీ యిచ్చారు.

జి. సి. ఐ. యం విద్యార్థుల కోర్కెలు

హైదరాబాద్, డిసెంబరు 14: జి. సి. ఐ. యం. విద్యార్థుల కోర్కెల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని నివర్తిస్తూ నిన్న ఇక్కడ జరిగిన అయిదవ వార్షిక సమావేశములో హైదరాబాదు విద్యాలయ యూనియన్ తీర్మానము చేశారు.

జి. సి. ఐ. యం అను మద్రాస్ డి. యం. ఎస్. లతో సమానముగా చూచి, మద్రాస్ రాష్ట్రంలో వారికి లభిస్తున్న సౌకర్యాలను ఇప్పించాలని కూడా సమావేశంలో కోరారు.

ఉద్యోగ అవకాశాలు

హైదరాబాదు, డిసెంబరు 14: రాష్ట్రంలోని జి. సి. ఐ. యం (ఆయుర్వేదం, యునానీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు, జిల్లా పరిషత్ మునిసిపల్ డిస్పెంసరీలలో వయః పరిమితి దాటిపోయినవారి స్థానే నియమించుటకు గాను దేశీయ వైద్య శాఖ స్పెషల్ ఆఫీసరు వద్ద ఈ నెలాఖరులోగా పేర్లను నమోదు చేయించుకోవలసిందిగా జి. సి. ఐ. యం. లను కోరారు.

పారిశ్రామిక ముడిపదార్థాలు

దిగుమతులపై కోత విధింపబడే సూచన

న్యూఢిల్లీ, డిశంబరు 17: విదేశాలతో వ్యాపారపు లావాదేవీలను తట్టుకునేందుకు నీలుగా భారతప్రభుత్వం పరిశ్రమలకు నవికి వచ్చే ముడిపదార్థాల దిగుమతులపై 10% శాతం కోతను విధించవచ్చునని తెలుస్తున్నది.

మద్రాసు ప్రభుత్వము - టెండరు నోటీసు

మద్రాసు ప్రభుత్వమునకు 1965—66 కాలమునకు అవసరమైన స్టేషనరీ సామానులు, క్లోతింగ్ వస్తువులు సప్లయి చేయుటకు టెండరు

మద్రాసు ప్రభుత్వమునకు 1965—66 కాలములో అవసరమైన స్టేషనరీ సామానులు, క్లోతింగ్ వస్తువులు సప్లయిచేయుటకు ఈ క్రింద నిర్దేశించినట్లు ఒక్కొక్క గ్రూపునకు వేర్వేరుగా సీలువేసిన కవర్లలో టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లను డైరెక్టర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్, సెంట్రల్ బిల్డింగ్స్, మద్రాసు-1 వారికే, ఆ యా అయిటముల పేరుగల తెలుపబడిన తేదీలలో సా॥ 5-00 గంటల వరకు అందుకొనబడును.

గ్రూపు	వస్తువుల వివరములు		టెండరు అందుకొనుటకు ఆఖరు తేది
'A'	డ్రాయింగు పరికరములు	... ...	7 జనవరి 1965
'B'	టైపురైటర్లకు, డూప్లికేటర్లకు కావలసిన ఉపకరణములు	...	
'C'	కటింగ్ (కత్తెరలు, పిన్నులు వగైరా)	...	
'D'	వ్రాత పరికరములు	... ...	8 జనవరి 1965
'E'	మిసలేనియస్ వస్తువులు	... ...	
'F'	నీరులు ...	... ...	
'G'	క్లోతింగ్ వస్తువులు	... ...	
'H'	బ్రేసింగ్ కాగితములు	... ...	

ఇతర వివరములు డైరెక్టర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్ వారి కార్యాలయము మద్రాసు-1 నుండి పొందవచ్చును.

మద్రాసు-1. 9-12-64

(సం) బి. సి. పి. ప్రభాకర్, ఐ.ఎ.ఎస., డైరెక్టర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్.

దక్షిణ రైల్వే

ఎలెక్ట్రికల్ బ్రాంచి — గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు

ప్రకటన నెం. G/E/Advt/64/2 తే 12-12-64

దిగువ తెలిపిన పనికి డివిజనల్ సూపరింటెండెంట్ (ఎలెక్ట్రికల్), దక్షిణ రైల్వే గుంతకల్లువారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	టెండరు నెంబరు	పని పేరు	పని సుమారు విలువ	వెళ్లించవలసిన పనిపై నున్న సొమ్ము
1.	G/E/13/64	గుత్తి — సిబ్బంది గృహములకు ఎలక్ట్రిఫికేషన్—108యూనిట్లు (టైపు II)	రు. 32,000/-	రు. 800/-

గమనిక:—

1. డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్ వారికి ధరావతు సొమ్మును చెల్లించుటకు ఆఖరు తేది: 11-1-1965 మ॥ 12-00గం॥
2. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది: 12-1-1965 మ॥ 3-00గం॥
3. టెండర్లు తెరువబడు తేది: 12-1-1965 సా॥ 4-00గం॥

ఒక్కొక్క టెండరు డాకుమెంటుకు వాటి ఖరీదు (క్రింద రు. 5/- లను డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్ వారికి చెల్లించి సదరు రసీదును క్రింది సంతకపు దారుని కార్యాలయమున దాఖలుపర్చి టెండరు డాకుమెంట్లను పొందవచ్చును. టెండరు డాకుమెంట్లకు చెల్లించబడిన స్థైకమును ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

ధరావత్తు సొమ్మును టెండరులో తెల్పిన విధముగా డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్ వారికి టెండర్లు దాఖలు చేయుటకు ముందుగా చెల్లించవలెను.

డివిజనల్ సూపరింటెండెంటు (ఎలెక్ట్రికల్)
గుంతకల్.

అమెరికా - కంబోడియా మంతనాలు విఫలం

న్యూఢిల్లీ, డిశంబర్ 17: అమెరికా కంబోడియాల మధ్య ఢిల్లీలో జరుగుతున్న మంతనాలు ఎటువంటి ఒప్పందం అంటూ కుదరకుండానే అంతం అయిపోయినాయి.

ఈ మంతనాలు ఇట్లా అంతం కావడానికి అమెరికా కారణం అని కంబోడియా ప్రతినిధివర్గం ఒక ప్రకటనలో తెలియజేసింది.

అమెరికా వారి ప్రకటనలో మంతనాలు విఫలంఅయినాయన్న మాటలేదు. కాంబోడియా ప్రతినిధివర్గం కొన్నిసూచనలు చేసిందని, ఆ సూచనలను తమ ప్రభుత్వానికి నివేదిస్తామని అమెరికా ప్రతినిధివర్గంవారు తమ అధికార ప్రకటనలో తెలియజేశారు. కంబోడియా చేసిన ప్రతిపాదనలపై తమప్రభుత్వం పరిశీలన జరగవలసి వున్నదన్నారు.

కంబోడియా ప్రతినిధివర్గం చెబుతున్నదాన్నిబట్టి ఇప్పుడు అమెరికా ప్రతినిధివర్గం ప్రస్తావించిన ప్రతిపాదనలు చాలాకాలంక్రిందటనే అమెరికాకు అందజేయబడినాయి. ఢిల్లీలో మంతనాలు ఆరంభంకావడానికి ఎంతో ముందుగానే ఈ ప్రతిపాదనలు అమెరికాకు పంపబడినాయి. అందువల్ల ఇప్పుడు అమెరికా ప్రతినిధివర్గం ఆ ప్రతిపాదనలపై తమ ప్రభుత్వాన్ని సంప్రదించాలనడం తమకు చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నదని కంబోడియా ప్రతినిధివర్గంవారు విశదంచేశారు.

ఈ ఉభయ ప్రతినిధివర్గాల మధ్య సంపుట మంతనాలు డిశంబర్ 8 న ప్రారంభమైనాయి. ఆ అవంతరం ఇప్పటిదాకా వీరు 9 సార్లు కలుసుకున్నారు. ఈ 9 సార్లలోను మొత్తం 18 గంటలపాటు మంతనాలు జరిగాయి.

తిరిగి ఈ ఉభయదేశాలమధ్యను మంతనాలు జరగగలవన్న ఆశను అమెరికా ప్రతినిధివర్గం వాయకుడు శ్రీ ఫీల్డ్‌బోస్‌పాల్ అభివ్యక్తం చేశారు.

కంబోడియా సరిహద్దులపై దక్షిణ వియత్నాం జరిపిన అతిక్రమణలలో అమెరికాకు సంబంధం వున్నదన్న కంబోడియా ఆరోపణపై ఇక్కడ జరిగిన ఈ మంతనాలు అంతం అయి వుండవచ్చునని భావించబడుతున్నది. ఈ ఉభయ ప్రతినిధివర్గాలమధ్యను వాటికి పొయుభేదాలుగూడా ఈ అంతంమీదనే వెలువడుండవచ్చునికూడా భావించబడుతున్నది. ఈ మంతనాలలో కంబోడియా ప్రతినిధులు ఈ సరిహద్దుల అతిక్రమణలకు సర్వ అధికారాలు

మైన బాధ్యతను అమెరికానెత్తిని పెట్టినట్లు తెలియవస్తున్నది.

అమెరికా ప్రతినిధివర్గం ఈ ఆరోపణను తిరస్కరించడమేగాక, ఇటు దక్షిణవియత్నాం, అటు కంబోడియాలమధ్య స్నేహానుబంధాలను పెంపొందించడానికి కృషిచేయగలనని వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ

గౌహతి, డిశంబర్ 17: అఖిలభారత పత్రికాసంపాదకుల మహాసభ ఇప్పట డిశంబరు 26 న ప్రారంభమౌతుంది. కేంద్ర సమాచార మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈ మహాసభను ప్రారంభిస్తారు. దాదాపు 100 మందికిపైగా పత్రికా సంపాదకులు ఈ మహాసభకు హాజరు కావచ్చునని అనుకుంటున్నారు.

సహకారసంఘాలకు ధాన్యసేకరణాధికారం

హైదరాబాద్‌లో నిర్ణయం: 100 సహకార రైసుమిల్లుల ఏర్పాటు: శ్రీ డే వివరణ

హైదరాబాద్, డిశంబరు 17: ప్రభుత్వము నిర్ణయించినధరల ప్రకారము ధాన్య సేకరణకు ఏకైక యంత్రాంగముగా వ్యవహరించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని సహకారసంఘాలకు తాత్కాలికంగా అధికారమివ్వబడినది.

ఉన్నతస్థాయిలో జరిగిన సమావేశంలో, సహకారసంఘాలకు పై విధంగా అధికారమిచ్చేందుకు నిర్ణయం జరిగింది. సహకారరంగములో కనీసం 100 రైసుమిల్లుల స్థాపనకుకూడా నిర్ణయం జరిగింది.

ఈ సమావేశానికి కేంద్ర సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, రాష్ట్రవ్యవసాయ, సహకారశాఖల మంత్రులు, కేంద్ర సహకారశాఖ అధికారులు, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ సమాఖ్య ప్రతినిధులు, సహకార బ్యాంకుల అధ్యక్షులు, సహకార మార్కెటింగ్ సొసైటీల అధ్యక్షులు, సహకారశాఖ అధికారులు హాజరయినారు.

పై నిర్ణయంప్రకారము సహకారసంఘాలు రైసుమిల్లులను వడ్లను నిర్ణయించబడిన కనీస ధరలకు కొంటవి. అట్లా ఖరీదుచేసిన ధాన్యమును ఆహారధాన్యాల వ్యాపారసంస్థకు సరఫరా చేస్తాయి. ఈ సహకారకేంద్రాలు ధాన్యాన్ని కొనుగోలుచేసే కేంద్రాలను-సాధారణంగా దగ్గరి రైసుమిల్లులను-రాష్ట్రప్రభుత్వము ప్రకటిస్తుంది.

సహకార రంగంలో రైసుమిల్లుల స్థాపనకై ప్రత్యేక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వము యిస్తుందని, అలా యిచ్చే సహాయానికి ప్రణాళికకు సంబంధముండదని, ఆహారధాన్యాల వ్యాపార సంస్థ కూడా ఋణాల విస్తరించని కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ' సహకార సంఘాల సభ్యులు తమపై వుంచే బాధ్యతను భక్తిశ్రద్ధలతోను, సేవా తత్పరతతోను నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు. ప్రస్తుతము నీళ్ళడిన ఆహార క్లిష్ట పరిస్థితి యింకా కొన్ని నీళ్లు వుంటుందని, సహకార సంఘాలు మాత్రమే యీ పరిస్థితిని విజయవంతముగా ఎదుర్కోగలవని అన్నారు. 'పద్దతుల పద్దతు' పథకంను అమలు జరపేందుకు ప్రభుత్వ యంత్రాంగము తగినంతగా లేదని భావించడంచేత ఆ బాధ్యతను సహకార సంఘాలకు అప్పజెప్పబడినదని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ విధాన కనీసం 60 వేల టన్నుల బియ్యం ఆహారధాన్యాల వ్యాపార సంస్థకు సరఫరా చేస్తామని రాష్ట్ర సహకార సంఘాల సరఫరాల రాష్ట్ర మార్కెటింగ్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ విజ

గంటల పంచాంగం

శ్రీ క్రోధి నం॥ మార్గశిర శు॥ పూర్ణిమ 1964 నం॥ డిసెంబరు 19 శనివారం. శ॥పూర్ణిమ వ. 8-11; విష్యాబ.పాడ్యమి తె. 4-26; మృగశిర వ 12-35; వ.శ్రం రా. 7-56 ల 9-20 కు. బ విదియ డిసెంబరు 20 ఆదివారం ఆ॥ విదియ రా. 12-47; అర్ద్రా వ 9-35; వర్జ్యం రా. 8-9 ల 9-33 కు.

ఆంధ్రపత్రిక

ఒరుచేయని యొడంబిని
నరులరి యుత్రియుమరక మనంబునకగు ద
నొరులకు నవి సేయకుటకి
పరాలుణము సరమ ధర్మవిధులెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధినం॥ మార్గశిర శు॥ పూర్ణిమ
శ ని వా రం

ఆంధ్ర రైల్వేమండలం

'దక్షిణ మధ్య రైల్వే' అనే పేరుతో ఒక కొత్త రైల్వే మండలాన్ని సికింద్రాబాదు కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అంటే ఆంధ్ర ప్రదేశ్ 8 సంవత్సరాలుగా చేస్తూవచ్చిన ఆందోళన ఇప్పటికి ఫలించిందన్న మాట; ఈ ప్రత్యేకమండలం కోసం ఆంధ్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రజలు జరిపిన కృషి చివరకు జయప్రదంగా పరిసమాప్తం కాబోతున్నది.

అయితే ఈ మండలం ఏవిధంగా, ఏయే డివిజన్‌లతో ఏర్పాటు అవుతుందో ఇంకా తెలియడంలేదు. కాని ఈవిషయమై ఇప్పుడు వచ్చిన వార్తలను బట్టి హుబ్లి, సికింద్రాబాదు, షోలాపూర్ డివిజన్‌లు ఇందులో వుంటాయని తెలుస్తున్నది. ఈ డివిజన్‌లు కొన్ని దక్షిణ రైల్వేలోను కొన్ని మధ్య రైల్వేలోను వున్నాయి. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన రైలు మార్గాలు ఈ రెండు మండలాలలోనేగాక ఆగ్నేయ రైల్వేలో కూడా కొన్ని వున్నాయి. వాటిని ఈ మండలంలో చేర్చకపోతే దీన్ని ఏర్పాటుచేసికూడా లాభం వుండదు. ఇవి చేరకపోతే ఈ మండలం తలలేని మొండెంలాగా తయారవుతుంది.

ఆగ్నేయ రైల్వేలోవుండి ఆంధ్ర ప్రాంతానికిచెందిన రైలు మార్గాలను ఈ కొత్త మండలంలో చేర్చాలనడానికి చాలా కారణాలువున్నాయి. ఆ రైలు మార్గాలమీదవున్న ప్రాంతం అంతా ఎగుమతి దిగుమతులకు ఎక్కువగా విశాఖ రేవుమీద ఆధారపడివుంది. అసలు ఈ కొత్త మండలాన్ని ఏర్పాటు చేయడంలో విశాఖపట్నం రేవును దృష్టిలో పెట్టుకుని వుంటే ఈ నిర్ణయం ఇంకా సవ్యంగా వుండేది. ఆ రేవు అధీనప్రాంతంలో వున్న రైలు మార్గాలనుకూడా ఈ మండలంలో చేర్చాలన్న ఆలోచనవిధిగా అప్పుడువచ్చేది. కాని "పరిణీత" రేవును దృష్టిలో పెట్టకొని, విశాఖపట్నాన్ని దిగుతుడువు చేసినట్లు ఈ ఏర్పాటువల్ల విశేదమవుతున్నది. కాని గోదావరి లోయ ప్రాంతానికి విశాఖపట్నంకన్నా ఉత్తమమైన రేవు మరొకటి లేదు. అట్లాగే ఒరిస్సాలోకూడా చాలా ప్రాంతాలకు, మధ్యప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలకు విశాఖపట్నమే అగ్రమైన రేవు స్థానంగా ఏర్పడివుంది. ఇప్పుడు భారతదేశంలో పరిశ్రమల అభివృద్ధి వ్యవహారంలో గోదావరిలోయ ప్రాముఖ్యాన్ని గుర్తించడం జరుగుతున్నది; కొత్తగూడెం బొగ్గు గనుల విలువ, గోదావరి లోయలోని ఇనుప గనుల ప్రాధాన్యం అవగత మవుతున్నాయి. ఈ దృష్టితోనే ఇప్పుడు దంతేవారా - భద్రాచలం రైలుమార్గం నిర్మాణానికి అవసరమైన సర్వే కూడా ప్రారంభం అవుతున్నది. ఆగ్నేయ రైల్వేలో ఆంధ్ర ప్రాంతం సమీపంలో వున్న రైలు మార్గాలకు, ఈ కొత్త మార్గానికి కూడా విశాఖపట్నమే ఉచితమైన రేవు స్థానం కావడం గమనించదగిన విషయము. అందువల్ల ఈ మార్గాలను కూడా కొత్త మండలంలో చేర్చవలసిన అగత్యం ఏర్పడుతున్నది.

ఈ మండలంలో చేరుతున్నట్లు తెలుస్తున్న డివిజన్‌లలో గుంతకల్లు డివిజన్ కూడా కన్పించడంలేదు. అందువల్ల రాయలసీమలోని రైలుమార్గాలు ఈ కొత్తమండలంలో చేరుతాయా చేరవా అనే అనుమానం వస్తున్నది. గుంతకల్లు డివిజన్‌ను కొత్తమండలంలో చేర్చక, దక్షిణ మండలంలోనే వుంచాలన్న సంకల్పం కేంద్రానికి వుండివున్నట్లయితే, అది ఎంతమాత్రం సబబైన సంకల్పంకాదు. ఇందువల్ల వర్తకులకు పారిశ్రామికులకే గాక ప్రజలకుకూడా చాలా ఇబ్బందులు కల్గుతాయి. భావసంబంధమైన ఐక్యతకు, రవాణా సౌకర్యాలకు సంబంధంవున్న విషయాన్ని గుర్తించిన పక్షంలో ఈ డివిజన్‌ను కొత్త మండలంలో గాక పాత మండలంలో వుంచడం చాలా అసందర్భంగా వుంటుంది.

ఇంతవరకు ఆంధ్ర ప్రాంతానికి చెందిన రైలు మార్గాలు వివిధ మండలాలలో పడివుండడం చేత ఆంధ్ర ప్రాంతం, ఆంధ్ర ప్రజలు, వ్యాపారులుకూడా నానా అవస్థలకు లోనుకావలసి వచ్చింది. మూడు రైల్వే మండలాల అధికారులతో వ్యవహరించవలసిన దురవస్థవల్ల కొట్టుమిట్టాడిపోయారు. ఇప్పుడు ఈ రకమైన బెడద పూర్తిగా తొలగాలంటే, వర్తకులకు, వ్యాపారస్తులకు సౌలభ్యంగా ఏనులు జరగాలంటే ఆగ్నేయమండలంలో వున్న కొన్ని రైలు మార్గాలను కూడా కొత్త మండలంలో చేర్చాలి.

ఇప్పటికి ఎంతోమంది రైల్వే మంత్రులు కాదన్నా, కాదని తిరస్కరించినా, ఈ కొత్త రైల్వే మండలం ఏర్పడుతున్నది. ఇందుకు కొత్త రైల్వేమంత్రి శ్రీ పాటిల్‌ను, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని ముఖ్యంగా, అభినందించవలసి వుంది. ఊరికే తెగబారున సమర్థమైన పరిపాలనకు వీలుగాకుండా వున్న పెద్దపెద్ద రైల్వే మండలాలు వుండి లాభం లేదని, వాటివల్ల అసలు ఏనులు జరగడానికి బదులు జాప్యము, అవినీతి అధికం కావడంతప్ప మరొకటి జరగదని గుర్తించడం జరిగింది; ఇది శుభప్రదమైన విషయం.

గోవా సమస్య
నిజలింగప్ప విజ్ఞప్తి

బెంగుళూరు డిశంబర్ 17: గోవా భవిష్యత్తునుగూర్చి తగాదాను ప్రోత్సహించదల్చని, 10 సంవత్సరాలదాకా గోవా ప్రతిపత్తిని మార్చరాదన్న పూర్వపు నిర్ణయాన్ని పాటించవలసిందని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప వేదు కేంద్ర నాయకత్వానికి విజ్ఞప్తిచేశారు.

'ఆంధ్రపత్రిక' విలేకరి ఇలా వ్రాస్తున్నారు.

గోవా భవిష్యత్‌ను తేల్చడానికి ప్రస్తుత మున్న శాసనసభను రద్దుచేసి ఎన్నికలు జరిపించాలని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప సూచించారు.

ఈ విషయమై ఢిల్లీకి రేపు ఒక ప్రతినిధి వర్గాన్ని మైసూరు పంపుతున్నది.

పారిశ్రామికరంగంలో
స్వీడన్ సహాయం

స్వీడిష్ డిజైను, భారత్-స్వీడిష్ పారిశ్రామిక ప్రదర్శనంలో పాల్గొన్న ముఖ్యులుభారత్-స్వీడిష్ సమిష్టి సంస్థలు కొన్నింటికి చెందినవారు. ఈ సంస్థలు భారతదేశంలో ఉంటూ, పెక్కు సంవత్సరాలుగా తమ స్వంత అనుబంధ సంస్థల ద్వారాకాని, ప్రాతినిధ్య సంస్థల ద్వారాకాని తాము ఉత్పత్తి చేసిన వస్తువులను అమ్ముతున్నాయి.

ఉదాహరణకు స్వీడిష్ అగ్గిపెట్టెల కంపెనీ 1920 ప్రాంతాలనుండి భారతదేశంలో ఉన్నది. మొట్టమొదటినుండి ఇది సమిష్టి సంస్థగా పని చేస్తున్నది. వెస్ట్రన్ ఇండియా అగ్గిపెట్టెల కంపెనీ మొదట ఒక ప్రయోగ కంపెనీగా ఏర్పడింది. తర్వాత 1929 లో దీనిని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చారు. ఈ కంపెనీ ఇప్పుడు అగ్గిపెట్టెలతోపాటు అగ్గిపుల్లల పరిశ్రమకు అవసరమైన ముడి వస్తువులను- పాటాసియం క్లోరేట్, బంక, కాగితం వంటివాటిని కూడా ఉత్పత్తి చేస్తున్నది. వల్కన్ ట్రేడింగ్ కంపెనీ ప్రయివేటు లిమిటెడ్ ఇనుప సామానులు, కాగితం, రసాయనిక వస్తువులు, నేత సంరక్షణశాలకు అవసరమైన యంత్ర సామగ్రిని తయారుచేసే ప్రఖ్యాత స్వీడిష్ కంపెనీకి ప్రాతినిధ్య సంస్థగా భారతలో పని చేస్తున్నది. 1962 లో వల్కన్ పూనాలో ఒక ఫ్యాక్టరీని నిర్మించింది. అంతేగాక యాంత్రిక కార్మికానా కూడా ఏర్పాటు చేయబడింది.

ఇటీవలి సంవత్సరాలలో పూనాలో ఫ్యాక్టరీలను నెలకొల్పిన ఇతర సంస్థలు:- పాండ్స్ లిమిటెడ్- ఇది టంగ్‌స్టన్ కార్బైడ్ చూర్ణం, కోత పరికరాలు ముస్తాగు వాటిని తయారు చేస్తుంది. ఎస్. కె. ఎఫ్. ఆస్టాటిటెడ్ బేరింగ్ కంపెనీ లిమిటెడ్ పూనా- ఈ కంపెనీ బాల్‌బేరింగులు తదితరమైన వాటిని ఉత్పత్తి చేస్తుంది. ఈ ఫ్యాక్టరీ భారతదేశంలోని అత్యంతాధునికమైన బేరింగ్ ఫ్యాక్టరీ. దీనిని స్వీడన్‌లోని ఎస్. కె. ఎఫ్. సంస్థ నిర్మించింది. అట్లాస్-కాప్కో (భారత్) ప్రయివేటు లిమిటెడ్. వీరి ఫ్యాక్టరీ బొంబాయి-పూనా రోడ్డుమీద ఉన్నది. చేతోమోసుకుని వెళ్ళటానికి వీలైన కంప్రెసర్లు, రాక్ డ్రిల్లులు, చేతన్ డ్రిల్లులు ముస్తాగు సని ఇందులో తయారు జేయబడతాయి. స్వీడన్‌లోఉన్న అట్లాస్ కాప్కోకు చెందిన ఫ్యాక్టరీ ఇది.

ఏసియా (ఏ. ఎస్. ఈ. ఏ.) ఎలక్ట్రిక్ ప్రయివేట్ లిమిటెడ్ స్వీడన్ ఏసియా సంస్థకు అనుబంధ సంస్థ. ఇది భారతదేశంలో 37 సంవత్సరాలనుండి ఉన్నది. భారీ విద్యుత్తు ఇంజనీరింగుశాఖలో ఉన్న ప్రముఖ భారతీయ కంపెనీలో ఒకటిగా ఇది ఈ వ్యవధిలో పెరిగింది. ఈ సంస్థ ముఖ్యకార్యకలాపాలు భారీ పరిశ్రమల శాఖలో విద్యుత్పరికరం, పంపిణీ వ్యవహారాలను చూసుకోవటం. ఈ కంపెనీ విద్యుత్తు మోటార్లు, విద్యుదుత్పాదక యంత్రాలు, టర్బోజనరేటర్లు ముస్తాగు వాటితో వ్యాపారం చేస్తుంది.

స్వీడన్, భారత్ సమిష్టిగా నడుపుతున్న మరో కంపెనీ ఫిలిప్ ఆసియా లిమిటెడ్. ఇది టెలివిజన్, గణిత యంత్రాలను తయారు చేస్తుంది. దీనిని స్వీడన్ కంపెనీ అట్లాంటెర్స్ ఇండస్ట్రియల్స్ ఏ. బి., మద్రాసు రాయల కార్పొరేషను ప్రయివేటు కంపెనీలు కలసి నడుపుతున్నాయి. పెరంబూరు (మద్రాసు)లోని వారి కొత్త ఫ్యాక్టరీకి ఇటీవలే స్వీడన్‌కంపెనీ మేనేజింగు డైరెక్టరు శ్రీ ఎరిక్‌సన్ ప్రారంభోత్సవం జరిపారు.

పారిశ్రామిక ప్రదర్శనంలో ఒక భాగం స్వీడిష్ డిజైను, కళా వస్తువుల ప్రదర్శనకు కేటాయించబడింది. ఈ విభాగంలో ఆధునిక గాజు సామానులు కుర వస్తువులు ముస్తాగువని ప్రదర్శింపబడినాయి. నాణ్యతను పెంచేటటువంటి ఆధునిక జీవనంలో వక్కని అభిరుచి కలిగించేటటువంటి పారిశ్రామిక సమానాలను స్వీడిష్ పారిశ్రామిక డిజైన్ సంఘం తయారు చేస్తున్నది. కళాకారుని డిజైనులను పరిశ్రమలోకి తీసుకురావటం ఈ సంఘం యొక్క ముఖ్యోద్దేశం.

స్వీడన్, భారత్‌ల వ్యాపారం విషయంలో 1963 లో భారత దేశానికి స్వీడన్ చేసిన ఎగుమతులు సుమారు రు. 11.4 కోట్లు. ఇరుదేశాలు. భారతదేశంనుండి స్వీడన్ చేసుకున్న దిగుమతులు సుమారు రు. 3 కోట్లు. భారతదేశం అక్కడినుండి దిగుమతి చేసిన వస్తువుల్లో ముఖ్యమైనవి కాగితం, ఇనుము, ఉక్కు, విద్యుత్ యంత్రాలు, పరికరాలు. భారత్ ఎగుమతి చేసిన ముఖ్య వస్తువులు తేయాకు, సుగంధ ద్రవ్యాలు, మిల్కుబట్టలు, పొగాకు. భారత వస్తువులో స్వీడన్ ఆసక్తి నానాటికీ అధికమవుతున్నది. స్వీడన్‌లో జరిగే వ్యాపార ప్రదర్శనాలలో పాల్గొనటానికి భారత ప్రభుత్వం పథకాలు వేసుకున్నది.

మైసూరులో బియ్యం 'లెవీ' ఉత్తర్వు అమలు

బెంగుళూరు, డిశంబరు 17: 1964 బియ్యం సేకరణ లెవీ) ఉత్తర్వును మైసూరు ప్రభుత్వము గత సోమవారం జారీ చేసింది. నాటినుండి అమలులోకివచ్చిన యీ ఉత్తర్వు ప్రకారం మరపట్టబడిన బియ్యం నిల్వలో 50 శాతం బియ్యం కంట్రోలు ధరకు ప్రభుత్వానికి మిల్లు యజమానులు ఇవ్వవలసి వుంటుంది.

పాల్కీ, డిశంబర్ 18: ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యుడు శ్రీ బి. ఆర్. పాటిల్, ఆయన సహచరులు కాంగ్రెసు పార్టీలో చేరారని మైసూరు పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ డి. ఎం. సిద్దయ్య ప్రకటించారు.

కోతుల భాష: నిఘంటువు నిర్మాణం
శాస్త్రవేత్తల కృషి

లండన్, డిసెంబర్ 18: కోతి భాష మొదటి "నిఘంటువును" ఇప్పుడు తయారు చేస్తున్నారు. కోపం, ఆవేశం, ఆనందంవంటి వాటిని తెలియజేయడానికి తెలివిగా సొజ్జలు చేస్తాయి కోతులు. రకరకాల కిచకిచలు చేస్తవి. అవయవాలను కదలిస్తవి. కేంబ్రిడ్జి షైర్‌లోని "కోతుల వాడలు" 25 తిమ్మన్నల భాషను వివరించే 60 శబ్దాలకు "తర్జుమాను" శాస్త్రవేత్తలు తయారుచేసారు.

ఆచార్య రాబర్ట్ హైండి చేసున్న ఈ కృషి పదేనికను రాయల్ సొసైటీ ప్రకటించినది. ఆచార్య హైండి నాలుగుసంవత్సరాలుగా యీ కృషి కొనసాగిస్తున్నారు. వైద్య పరిశోధనమండలి సహాయపడుతున్నది వారికి.

కోతి భాష-పదముల తొలిజాబితా తయారైనది. విశాలను తయారుచేస్తున్నారు. 30 సొజ్జలూ, 30 కిచకిచల అర్థాలను తయారుచేశారు ఇంతవరకూ.

తల్లి బిడ్డల సంబంధాన్ని గురించి ఆచార్య హైండి చేస్తున్న కృషిలో యీ పదకోశం కాకతాళీయంగా తయారైనది. ఈ పరిశోధనల ఫలితాలను మానవసమాజానికి వర్తింపచేసే అవకాశం కలదని వైద్య శాస్త్రవేత్తల అభిప్రాయం.

"తిమ్మన్నల" లో ఓ విశేషం. తల్లి పక్కన గారంచేస్తే పిల్ల బలహీనంగా తయారుకావచ్చు. ఇతరరకాల కోతులలో అట్లా కాదు. తమ తల్లి తమను ఎక్కువగా అదరించి, పోషించాలని అభిలషిస్తవి పిల్లలు

ఈ ప్రతిపదిక పిల్లలపట్ల తల్లి వైఖరి మార్పు చెందుతుంది పిల్లల వైఖరి మార్పు చెందుతుంది. మంచికో, చెడ్డకో కొన్ని సంవత్సరాలు పోతేనేకాని తెలియదంటున్నారు ఆచార్య హైండి.

గుంటూరులో వ్యవసాయ ప్రయోగక్షేత్రం
జపాన్‌తో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిశంబరు 17:

భారతదేశానికి జపాన్ యిస్తున్న ఆర్థిక, సాంకేతిక సహాయం క్రింద నాలుగు రాష్ట్రాలలో నాలుగు వ్యవసాయ ప్రయోగక్షేత్రాలు నెలకొల్పబడనున్నాయి. వాటిని గుంటూరులో, మాండ్య (మైసూరు), ఎర్నాకులం (కేరళ) కొలబా (మహారాష్ట్ర)ల్లో ఏర్పాటు చేయనున్నారు.

జపాన్ నిపుణులు, భారత వ్యాసాయిక సాంకేతికులు, రైతులకు వ్యాసాయిక పద్ధతులను ప్రయోగించి చూపటానికి వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఇవి భారత వ్యాసాయిక సాంకేతికులు, రైతులకు శిక్షణాకేంద్రాలుగా కూడా ఉపయోగపడతాయి. ఈ వ్యవసాయ క్షేత్రాలలో ప్రతి ఒక్కదానికి జపాన్ ఒక ప్రాజెక్టునాయకుని, సాంకేతికసిబ్బంది సేవలను అందిస్తుంది. యంత్ర పరికరాలు, పనిముట్లు, విడిభాగాలు, ఈ క్షేత్రాలను ఏర్పాటుచేసి నిర్వహించటానికి అవసరమైన తదితర వస్తువులనుకూడా జపాన్ సరఫరా చేస్తుంది.

ఈ సహాయానికి వీరిచ్చే ఒప్పందంపైనే డిల్లీలో సంతకాలు జరిగాయి. ఒప్పందంపై ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి శ్రీ ఎస్. భూతలింగం, భారత్‌లోని జపాన్ రాయబారి డాక్టర్ కె. మసూదైరా సంతకాలు చేశారు.

వెయ్యిమంది మృతి

సైగాన్, డిశంబర్ 17: వియత్నాం మధ్యప్రాంతంలో వరదలవల్ల 1000 మంది మరణించినట్లు తెలుస్తున్నది. పంటలు కూడా అపారంగా నష్టమైపోయినాయి. ఇటీవల దక్షిణవియత్నాం వివిధరాష్ట్రాలకు తగిలిన వరద దెబ్బవల్ల ఎట్లా లేదన్నా 7 వేలమంది దాకా జనం నష్టమై వుండవచ్చునని తెలుస్తున్నది.

నాగులతో శాంతి మంతనాలు
లక్ష్మీమీనన్ వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 17: నాగ అజ్ఞాత నాయకులతో శాంతిమంతనాలు కొనసాగగలదని ప్రభుత్వం విశ్వసిస్తున్నదని విదేశాంగ వ్యవహారాల సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోకసభలో ఒక అల్పవ్యవధి ప్రశ్నకు సమాధానంఇస్తూ చెప్పారు.

నాగరాష్ట్ర శాసనసభనుంచి రాజీనామా ఇచ్చిన 12 మంది ప్రతినిధులసభ్యుల వ్యవహారం ఇందుకు ప్రతిబంధకం కాదన్నారు. ఈ సభ్యులు రాజీనామాను ప్రభుత్వం పెద్దగా గణించడంలేదనికూడా ఆమె విశదంచేశారు.

ఈ సభ్యులు రాజీనామాఇచ్చి విద్రోహులతో చేరలేదని ఇంకో ప్రశ్నకు సమాధానంగా ఆమె తెల్పారు.

మద్రాసుకు ఆంధ్ర బియ్యం

మచిలీపట్నం, డిశంబర్ 18: ఈనెల 7 వ తేదీనుండి 15 వ తేదీదాకు ఇక్కడినుండి మద్రాసుకు 465 టన్నులు, కేరళకు 375 టన్నులు అక్కుళ్ళు బియ్యం పంపడమైనదని తాలూకా సప్లయి ఆఫీసరు శ్రీ కె. ఎస్. హయగ్రీవమూర్తి చెప్పారు.

దినఫలం

19-12-1964 శనివారం
[శకం॥1886 మార్గశిర మాసం 28]

మేషం:
(అశ్వి, భర, కృ, 1 పా)
ఆర్థిక వ్యవహారాల్లో విశేషమైన ప్రయోజనాన్ని ఆశించడానికి అవకాశం లేదు. వ్యాపారంలో పాటివారితో భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి. మిత్రుల కార్యాల్లో జోక్యం చేసికో వలసి వస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. భరణీ నక్షత్ర జాతకులకు ఉదయం చాలా బాగుంటుంది.

వృషభం:
(కృ 2, 3, 4 పా, రోహి, మృ 1, 2 పా)
వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ఇది వరకటి కంటే అనుకూలమైన పరిస్థితి ఏర్పడుతుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతి పక్షాలు బహిరంగ పడే సంఘటనలు జరుగుతాయి. కుటుంబసంతోషం లభిస్తుంది. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

మిథునం:
(మృ 3, 4 పా, ఆర్ద్ర, పున 1, 2, 3 పా)
వృత్తి వ్యాపారాల్లో కొంత ప్రశాంతమైన పరిస్థితి లోపడగల సూచనలు ఉన్నాయి. ఆర్థిక వ్యవహారాల్లో లోపడిన చికాకులు ఇంకా తొంగక పోవచ్చును. శుభకార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరగవచ్చును. పునర్వసూ నక్షత్ర జాతకులకు ఉదయం చాలా బాగుంటుంది.

కర్కాటకం:
(పున 4 పా, పుష్య, ఆశ్లే)
ఇంత వరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు లోపడవచ్చును. ప్రయాణాలు ఫలించగల సూచనలు లేవు. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి. పుష్యమీ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం:
(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)
ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. సాహసములో కూడిన వ్యవహారాలు కూడా లాభించగల సూచనలు ఉన్నాయి. స్థిరాస్తి వ్యవహారాలు మాత్రం అంత బాగా ఉండక పోవచ్చును. నివేద కార్యక్రమాల్లో పాల్గొంటారు. పూర్వా భాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

కన్య:
(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త, 12 పా)
వ్యాపార విస్తరణ ప్రయత్నాలకు ఇది వరకు లోపడిన చికాకులు చాలా వరకు తొలగిపోతాయి. రాజకీయ వ్యవహారాల్లో కొంత తొటుపాటు కలగవచ్చును. వృత్తిలో అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొని పోగల సూచనలు ఉన్నాయి. చిత్రానక్షత్ర జాతకులకు ఉదయం బాగా ఉండదు.

తులా:
(చి 3, 4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా)
వృత్తి వ్యాపారాల్లో ఇంతవరకు మీకు నికాకు కలగించిన వ్యవహారాల్లో గల ఫీనత తగ్గుతుంది. సాహిత్య రచనల్లో కృషి చేసే వారికి అనుకూలమైన సమయం. చేసిన కార్యాలు నిరాటంకంగా నెరవేరుతాయి. విశాఖానక్షత్రజాతకులకు మిగిలినవారికంటే ఉదయం బాగా ఉంటుంది.

వృశ్చికం:
(విశా 4 పా, అనూ, జ్యే)
వృత్తి వ్యాపారాల్లో అనుకూలతను ఆశించడానికి అవకాశం లేదు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో నష్టం రాగల మాటలు ఉన్నాయి. మారిన వ్యవహారాలు ప్రారంభించడానికి ఇది సమయం కాదు. అనూరాధా నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు:
(మూల, పూ షా, ఉషా 1 పా)
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా జరిగి పోతాయి కాని భారీ వ్యవహారాలకు పూనుకోవడం మంచిది కాదు. ఉద్యోగంలో పాటివారితో భేదాభిప్రాయాలు రావచ్చును. కుటుంబ సంతోషం లభిస్తుంది. పూర్వాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగా ఉంటుంది.

మకరం:
(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)
వృత్తి వ్యాపారాల్లో ఆర్థికంగా బాగానే ఉన్నా పాటివారితో దాభిప్రాయాలు కలగగల సూచనలు ఉన్నాయి. మీ తాలూకు వస్తువులు పోటీ ప్రమాదం ఉంది. డబ్బుకు సంబంధించిన వాగ్దానాలు చేయడం మంచిది కాదు. ధనిష్ఠా నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

కుంభం:
(ధని 3, 4 పా, శత, పూభా 1, 2, 3 పా)
వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలు జరుపుతారు. పారిశ్రమిక వ్యవహారాల్లో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సంతానానికి నిత్య సంతోషాలు లభిస్తాయి. వివేక కాలక్షేపాల్లో పాల్గొంటారు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

మీనం:
(పూభా 4 పా, ఉభ, రేవ)
వృత్తి వ్యాపారాల్లో ప్రోత్సాహకరమైన పరిస్థితి లోపడుతుంది. వ్యాపారం భారీ యెత్తున చేయడం వలన ఆర్థికంగా ఒత్తిడి రావచ్చును. సాంఘిక కార్యక్రమాల్లో గౌరవం బాగా ఉంటుంది. పుణ్య కార్యాలు చేస్తారు. ఉత్తరా భాద్ర నక్షత్ర జాతకులకు ఉదయం బాగా ఉండదు.

-మహేష్]

=లేఖలు=

ధాన్యం ధరలు ప్రభుత్వ బాధ్యత

ఆర్యా, రైతుల వద్దకు రావలసిన గరిష్ఠ ధరలనూ, వినియోగదార్లు చిల్లర వర్తకులకు చెల్లించవలసిన బియ్యం ధరలనూ ప్రభుత్వం నిర్ణయించింది. రైతులు ధరలను పొందునట్లు చూడవలసిన బాధ్యతను ప్రభుత్వము వెంటనే వహించవలెను. నూటికి తొంబది మంది రైతులు తమ కుటుంబ అవసరములకూ, అప్పులు తీర్చుటకూ, శిస్తు వగైరాలకూ వంట చేతికిరాగానే ధాన్యమమ్ముకుంటారు. రైతుల అవసరమే తమ అవకాశముగా ఉపయోగించుకొని మిల్లర్లు, వర్తకులు రైతులవద్దనాతక్కువధరలకు ధాన్యమునుకొని కొంచె మాసములు నిల్వయుంచి పెచ్చు ధరలకు అమ్ముట ప్రతియేటా జరుగుచున్నవని. అటు కష్టపడి పండించిన వ్యవసాయదారునికా క్రమమైన సరియైన ముట్టుటలేదు. ఇటు వినియోగదారు డా విరోధిధర చెల్లించి బాధపడుచున్నాడు. మధ్యనున్న వర్తకులు, మిల్లర్లు మాత్రమే ధనవంతులగుచున్నారు. వ్యవసాయదార్లను, వినియోగదార్లను నష్టపరచి అక్రమ లాభమును పొందుచున్నారు. శక్తిగలిగియు ప్రభుత్వమీ పరిస్థితిని అక్కట్టుటలేదు.

వెంటనే ప్రభుత్వము జిల్లాసహకారమార్కెటింగు సొసయిటీలద్వారా నిర్ణయించబడిన గరిష్ఠధరలకు ధాన్యమును సేకరించి, జిల్లాలో ప్రధానకేంద్రములలో నిల్వయుంచి, బియ్యముగా మార్చించి సహకార విక్రయ సంస్థల (స్టోర్సు) ద్వారా ప్రజలకు నిర్ణీత ధరలకు అందించు యేర్పాట్లు చేయవలెను. లేదేనో నిర్ణీత ధరలన్న చాల తక్కువధరలకు మిల్లర్లూ, వర్తకులూ రైతులనుండి ధాన్యమును కొనెడరు. తమ లెక్కలలో మాత్రము ప్రభుత్వము నిర్ణయించిన గరిష్ఠ ధరలకే కొనినట్లు వ్రాసుకొనెదరు. ఆ పరిస్థితి రాకుండ ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవలెను.

(మేడూరు) సుంకర సూర్యనారాయణ,

* * *

బ్రాంచి పోస్టుమాష్టర్లు

ఆర్యా, బ్రాంచి పోస్టాఫీసులందు ఎక్కువగా టేబర్లనో లేక గ్రామోద్యోగులనో నియమించుచున్నారు. ఈ నిరుద్యోగ సమస్య కాలములో ఒక వ్యక్తికే రెండుద్యోగములుండుట విచారకరమైన విషయం. నిరుద్యోగులు స్కూల్ ఫైనల్ వరకు చదువుకున్నవారు బ్రాంచి పోస్టుమాష్టర్లు పుద్యోగములకు సరిపోరనియేగా? తెలియడంలేదు: పోస్టల్‌శాఖవారు పెట్టు పరీక్షలలో వుత్తీర్ణులయితే, పై పుద్యోగములకు పోవుటకు వారికి వీలు కలుగుతుంది. ఈ విధంగా ప్రభుత్వమువారు తలపెట్టిన నిరుద్యోగ సమస్య కొంతవరకు తీరుతుంది, నిరుద్యోగులకు తృప్తికలుగుతుంది. కావున ఇంతకుముందే ప్రభుత్వోద్యోగులుగా నున్నవారిని బ్రాంచి పోస్టుమాష్టర్లుగా నియమించక నిరుద్యోగులుగా నున్నవారిని నియమించుని పోస్టుమాష్టర్ జనరల్‌గారిని వేడుకొనుచున్నాను

దూలం నరసింహారెడ్డి,
గోనిపేడు; పెనుకొండ తాలూకా.

* * *

విజయవాడలో చక్కెర పంపిణీ

ఆర్యా, విజయవాడలో నెలకు రెండుసార్లు చక్కెర పంచబడుతున్నది. ఇదివరకు చక్కెర కోటా ఎప్పుడు విడుదలయినా, నెలలో గడువు లోపలగా చక్కెర తీసుకోవలసినదిగా కార్డుదారులకు తెలియజేస్తూ పత్రికలలో ప్రచురించేవారు. అలా ప్రచురించడం యిప్పుడు మానివేశారు. అందుకు కారణాలు అధికారులే తెలియాలి.

ప్రతినెల 11 వ తేదీ తరువాత, 27 వ తేదీ లోపునాత చక్కెర విక్రయానికి విడుదల చేయబడుతున్నది. చిల్లర వ్యాపారులు నెలరోజులో చక్కెర యివ్వడం లేదు (పరిమిత రోజులలో యిచ్చేచక్కెర కోటా ఎప్పుడు విడుదలవుతుందో కార్మికులకు, ఆయా కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు తెలియడం లేదు.

గనుక యిరుదుకు సంబంధించిన అధికారులు కార్డులుగలవారి ఇబ్బందులను గమనించి, ప్రతి నెల మొదటి కోటా చక్కెరను 30 వ తేదీ వరకు, రెండవ కోటా చక్కెరను ఆ తరువాత నెల 15 వ తేదీవరకు యివ్వవచ్చునని చిల్లర వ్యాపారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు పంపుదురని ఆశిస్తున్నారు.

(విజయవాడ) డా. డి. లక్ష్మణరావు.

* *

తాడిపత్రి మున్సిపల్ బస్సు స్టాండు

ఆర్యా, తాడిపత్రి మున్సిపల్ బస్సుస్టాండు తయారై కొన్నిమాసాలైనది. షెడ్ బిల్డింగులు వగైరా కట్టినారు. బస్సుస్టాండు తయారైనదిగదా అని ప్రజలు సంతసించారు. కాని దానికి ఇంతవరకు ప్రారంభోత్సవ

కాంగోసమస్య: ఆఫ్రికా రాజ్యాలలో చీలికలు

ఐక్యరాజ్యసమితి, డిశంబరు 17: కాంగో సమస్యపై భద్రతా మండలిలో జరుగుతున్న చర్చలలో ఆఫ్రికారాజ్యాల మధ్య ఇంతవరకు లోపల లోపల రగులుతున్న చీలికలు ఇప్పుడు బహిర్గతమైనాయి.

మండలిలో ఈ సమస్యపై జరుగుతున్న చర్చలో ఇటీవల పాల్గొన్న నైజీరియా విదేశాంగమంత్రి కాంగోలో అమెరికా-బెల్జియంల ప్రమేయాన్ని సమర్థించారు. పోరుపున్న కొద్దిమంది ఆఫ్రికన్ "కాంగో వ్యవహారాలలో జోక్యంపెట్టుకుంటూ వుండటాన్ని విమర్శించారు.

కాంగో వ్యవహారంలో పాశ్చాత్యరాజ్యాల నైజరిని, వారి ప్రసంగాలను అట్లాగ లోపే వేద్దామనుకున్నా, నైజీరియా విదేశాంగ మంత్రి శ్రీ జాజా వాఫుకు ప్రసంగం అట్లా లోపేవేయదగిందిగాలేదని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ వాఫుకు వాదయోక్క సారాంశం ఇది: కాంగోలో హోంబేది న్యాయసిద్ధమైన ప్రభుత్వము; ఆ ప్రభుత్వాన్ని సమితి గుర్తించింది. ఆఫ్రికా ఐకమత్యతనన్ని గుర్తించింది. అటువంటిసందర్భంలో ఆ ప్రభుత్వం అమెరికాను బెల్జియంను సహాయంకోసం అభ్యర్థించిందంటే ఒకరికి కాదనవలసిన పనిలేదు. ఇక కాంగోలో ప్రమేయం అంటే అది ఆఫ్రికన్ రాజ్యాల ప్రమేయమైనా విదేశీ ప్రమేయమే అవుతుంది. అందువల్ల కాంగో సమస్యను ఇక్కడ ప్రవేశపెట్టడం తప్పు. కాంగోలో తిరుగుబాటుదార్లకు సహాయం చెయ్యడం అంతకన్నా తప్పు. కాంగోలో ప్రభుత్వం పలాన విధంగావుండాలనడం మరీతప్పు. ఆఫ్రికా రాజ్యాలలో పైనికంగా, రాజకీయంగా, ఆర్థికంగా కొన్ని విదేశరాజ్యాలతో పొత్తు పెట్టుకున్నవి వున్నాయి. ఆ రాజ్యాలు ఇక్కడ మాట్లాడాయి. తాము ఇతరులతో పొత్తు పెట్టుకోనివుండగా, ఇతరులతో అట్లాగే పొత్తు పెట్టుకున్నా ఇతర ఆఫ్రికారాజ్యాలను "కీలుబొమ్మ" లనడంలో అర్థంలేదు. ప్రమేయం అన్నది, విధ్వంసకచర్య అన్నది రెండు అంచుల కత్తివంటిది. అది ఒక్క కాంగోలేగాక, తక్కిన ఆఫ్రికా రాజ్యాలకు కూడా ప్రమాదభూయిష్టమైనదే. ఇక్కడ ఈ సమస్యను ఎత్తడమే తప్పు. అందులో వర్ణ విచక్షణ తెచ్చి పెట్టడం అంతకన్నాతప్పు. ఈ సమస్యను ఆఫ్రికా రాజ్యాల ఐకమత్య సంస్థకు వదిలివేయడమే యోగ్యం. అందువల్ల మండలి ఈ సమస్యను త్రోసివేయాలి."

ఇదంతా ఈ చర్చలో పాల్గొంటున్న ఇతరులలోను, సమితిసభ్యులలోనుగూడా ఈ వ్యవహారాన్ని ఆఫ్రికారాజ్యాల సంస్థకు వదలడమే మంచిదన్న అభిప్రాయం బలపడుతున్నట్లు కన్పిస్తున్నది. ఈ వ్యవహారాన్ని ఆఫ్రికా రాజ్యాల మధ్యవర్తిత్వంద్వారా పరిష్కారం అయ్యేట్లు చూడటమే మంచిదన్న భావం ఇప్పుడు బలపడుతున్నది. కెన్యా బ్రిటన్‌లు ఇటువంటి అభిప్రాయాన్నే వ్యక్తంచేశాయి.

అయితే ఇందుకు శ్రీ షోంబే ఎంతవరకు ఆమోదిస్తారన్నది ఒకసమస్య అయిపోతున్నది. అదీగాక ఆఫ్రికారాజ్యాల సంస్థలో చీలికలు బహిరంగం కావడంకూడా ఇందుకు ప్రతిబంధకంగావుంది.

కాంగోనుంచి నైజీలను పైన్యాన్ని వెనక్కి వేయడానికి శ్రీ షోంబే అంగీకరిస్తారా? ఇతర దేశాంతో ఆర్థిక వ్యవహారాలలో దొంగవాటు లాలూచీ వద్దనుకుని నడిపిస్తారా? తన ప్రభుత్వాన్ని విస్తరించి అన్నివర్గాలకు ప్రాతినిధ్యం వహించేవిధంగా సంస్కరిస్తారా? ఈ ప్రశ్నలకు జవాబు దొరకవలసివుంది. అట్లాగే తక్కిన ఆఫ్రికారాజ్యాలు కొన్ని ప్రస్తుతం తిరుగుబాటుదార్లను బలపరుస్తున్నాయి. అవి ఆపని చేయడం మానుకుంటాయా? శ్రీ షోంబేకు సహాయం చేస్తాయా? మొదలైన ప్రశ్నలకుకూడా సమాధానం అవసరం.

అదిగాక ఇప్పుడు మండలిలో ఈ చర్చ జరగడంవల్ల లాభం ఏమిటన్న ప్రశ్నకూడా వుదుత్తున్నది. అందువల్ల ఈ సమస్య త్వరలో ఆఫ్రికాదాజ్యాలకు అప్పగించబడవచ్చు నను కుంటున్నారు.

కలకత్తా కంపెనీ భాగస్వాముల అరెస్టు

ఒరిరి మినహాయింపుపై రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిశంబర్ 16: కలకత్తాలోని ఒక కంపెనీలో పోలీసులు జరిపిన సోదా ఫలితంగా 18 లక్షల రూపాయల పై చిలుకు పట్టుబడిన సందర్భంలో, ఆ కంపెనీ డైరెక్టర్లలో నలుగురిని అరెస్టుచేసి, 5 వ వారిని మినహాయించటం ఎందుకు జరిగిందని నేడు రాజ్యసభలో నలుగురు ప్రశ్నించారు.

నహాయ ఆర్థికమంత్రి బి. ఆర్. భగత్ 5-వ భాగస్వామి వృద్ధుడైనందున మినహాయించబడినట్లు చెప్పారు.

ఇటువంటి నేరాల సందర్భంలో అరెస్టుకు వయఃపరిమితి ఏమైనా నిర్ణయించారా అని శ్రీ జి. కె. కపూర్ అడిగారు.

అదేమీలేదనీ, ఇటువంటి విషయాలలో అందుకు సంబంధించిన అధికారులకు విచక్షణాధికారం వుంటుందనీ అన్నారు.

శాస్త్రితో బౌల్సు మంతనాలు

న్యూఢిల్లీ, డిశంబరు 16: అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ నేడు ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకొని ఆయనతో మంతనాలు సాగించారు.

అమెరికానుంచి ఇటీవలనే శ్రీ బౌల్స్ ఢిల్లీకి తిరిగివచ్చారు. అచ్చట భారతదేశం సమస్యలనుగూర్చి అధికారులతో చర్చించి వచ్చారు. ఇప్పుడు ఆయన ఆ మంతనాల సరళిని ప్రధాని శాస్త్రికి వివేదించారు, నాల్గవ ప్రణాళికకు సహాయం విషయమై గూడా అమెరికాలో జరిగిన చర్చలను శ్రీ బౌల్స్ ఇప్పుడు ప్రధానికి తెలియజేస్తున్నట్లు తెలుస్తున్నది.

'అట్లాంటిక్ అణ్వస్త్ర బలం'

బ్రిటిష్ ప్రభుత్వ పథకం వివరాలు:

లండన్, డిసెంబరు 17: విస్తృతమైన నాలుగు 'యూనిట్ల'తో గూడిన అట్లాంటిక్ అణ్వస్త్రబల వ్యవస్థాపన వివరాలను బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ విల్సన్ వెల్లడించారు.

అధ్యక్షుడు జాన్సన్‌తో యిటీవల చర్చలు జరిపి వచ్చిన అనంతరం, శ్రీ విల్సన్, నిన్న పార్లమెంటులో యీ వివరాలను ప్రకటిస్తూ చేసిన ప్రసంగం, ప్రధానమై నదిగా అభిజ్ఞులు భావిస్తున్నారు.

అట్లాంటిక్ అణ్వస్త్ర బలం యీ క్రింది విభాగాలతో ఏర్పాటవుతుంది:

1. బ్రిటిష్ 'V' బాంబర్ విమానాలు (నాటో, ప్రాంతం వెలుపటదేశాలకు వాగ్దానాలుచేసిన అవసరాలు మినహా.)

2, పోలారిస్ బలాంతర్గాములు తయారైనప్పుడు, ఆ లాంటి జలాంతర్గాములతో గూడిన బ్రిటిష్‌దళం. వీటిసంఖ్య యిప్పటి పోయినప్పటికీ, అవి అయిదుకంటె తక్కువగా ఉంటాయని భావిస్తున్నారు.

3. పైరకం జలాంతర్గాముల సంఖ్యతో, క్రమేణ, సమానమైన సంఖ్యగల అమెరికన్ పోలారిస్ జలాంతర్గాములు.

4. వస్తుత అణ్వస్త్రేతర రాజ్యాలు పాల్గొనటానికి వీలైన ఒకవిధమైన నావాజాతి మిశ్రమబలం.

బ్రిటిష్ ప్రభుత్వపుచర్చలు, విధానమూ గూఢ అణ్వాయుధాల వ్యాప్తిని నిరోధించటాన్నిగురించి, అని ఉన్నచోట, వీలైనంత అధికంగా సంప్రదింపులు జరుపటాన్నిగురించి కేంద్రీకృతమై ఉంటాయని శ్రీ విల్సన్ ఉద్ఘాటించారు.

నాల్గవ ప్రణాళికకు రష్యా సహాయం

సరణ్ సింగ్‌కు మాస్కో హామీ

న్యూఢిల్లీ, డిశంబరు 17: భారతదేశం ఆర్థిక ప్రణాళికలకు అనుస్యూతమైన సహాయం చేస్తూ వుండగలమని రష్యా నాయకులు తనకు మాస్కోలో హామీ ఇచ్చారని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న ఇచ్చట ఓవర్‌సీస్ ప్రెస్‌క్లబ్బు విందులో మాట్లాడుతూ నిశదం చేశారు.

భారతదేశపు నాల్గవ పంచవర్ష ప్రణాళికకు రష్యానుంచి పరవతి, సహకారములు లభించగల వనికూడా ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌లో ఎన్నికలు పూరి, అయిన అనంతరం ఆదేశంలో ఇంకా తేలవలసివున్న సమస్యలపై ముఖాముఖి మంతనాలు జరగగలవని, ఈ సమస్యలలో ముఖ్యమైనవిగా తూర్పు పాకిస్తాన్‌నుంచి అల్పసంఖ్యాకులు కాందిశీకులై భారత్‌లో ప్రవేశించడానికి సంబంధించిన సమస్యను కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దులను పాకిస్తాన్ తరచు అతిక్రమిస్తూవున్న సమస్యను పేర్కొనవలసి వున్నదని ఆయన విశదంచేశారు. కాశ్మీర్ సమస్య యొక్క పరిష్కారానికి ఉభయులకు అంగీకారయోగ్యమైన పరిష్కారమార్గం—ఈ మంతనాల అనంతరం-సాధ్యమై కన్పించగలదని తాము ఆశిస్తున్నామన్నారు.

"మేము ఎప్పుడూ ఈ సమస్యపై మంతనాలకు సిద్ధంగానే వున్నాము. ఈ సమస్యకు ఉభయపక్షాలకు గౌరవప్రదంగాను, న్యాయంగానువుండే పరిష్కారమార్గాన్ని అన్వేషించడానికి కూడా సిద్ధంగానే వున్నాము" అన్నారు.

పాకిస్తాన్ ఏర్పడిన దగ్గరనుంచీ ఆదేశంతో స్నేహం మెలగాలనే భారతదేశం ప్రయత్నం చేస్తూవచ్చిందని శ్రీ స్వరన్‌సింగ్ చెప్పారు.

సమితిలో చైనా ప్రవేశాన్ని భారత్ సమర్థిస్తుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో పంచదార ధర

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం లేఖ

హైదరాబాద్, డిశంబరు 17: ఆంధ్రప్రదేశ్‌లో పంచదార ధర క్వింటాల్ రు118.75 కాకుండా, మద్రాస్‌లో వున్నట్లు రు 122 వలె నిర్ణయించాలని అప్పుడే రైతుకు న్యాయం కలుగుతుందనీ రాష్ట్రప్రభుత్వము కేంద్రానికి వ్రాసింది.

రాష్ట్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ఈ విషయంలో కేంద్రప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదించేందుకు నేడు ఢిల్లీ వెడుతున్నారు.

కొంతమంది మిల్లుల యజమానులు, ఉత్పత్తిదారులుకూడా ఢిల్లీవెళ్లి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు ఈ విషయం నచ్చచెబుతారు.

కుటుంబనియంత్రణ దినం

మద్రాసు, డిశంబరు 17: ఆంధ్రమహిళా సభ నర్సింగ్ హోం, మద్రాసు-28 లో డిసెంబరు 18 న సాయంత్రం 4 గంటలకు కుటుంబనియంత్రణ దినోత్సవము జరుగుతుంది. కార్పొరేషన్ శిశుసంక్షేమ పథకము సూపరింటెండెంటు డాక్టరు శ్రీమతి వి. కృష్ణస్వామి అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భమున ఏర్పాటుచేసిన ప్రదర్శనమును 25 వ తేదీవరకు సా. 4 నుండి 6 వరకు అందరూ వచ్చి చూడవచ్చును.

తిరుప్పావై మహోత్సవ కాలక్షేపములు

సుబ్రదాస్, డిసెంబరు 16: శ్రీ కప్యకా పరమేశ్వరీదేవస్థానములో 15 వ తేదీనుండి తిరుప్పావై మహోత్సవకాలక్షేపములు ప్రారంభమైనాయి. ఈ సందర్భమున నజనవరి 13 వరకు శ్రీ ఉ. వె. తిరుమలాచార్య స్వాములవారి ప్రతిదినము సా 6-30 గంటలకు శ్రీ కప్యకాపరమేశ్వరీ దేవస్థానములో కాలక్షేపములు జరుగుతాయి.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్‌కు ఎన్నిక

వాల్తేరు, డిశం 16: ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులుగా శ్రీయుతులు డా. పి. నరసింహారావు (గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్), రెవరెండ్ ఫాదర్ డగ్లస్ (ఆంధ్ర లయోలా కాలేజి ప్రిన్సిపాల్-గుణదల), ఆర్. సుబ్బయ్య అనకాపల్లి (ఎ. ఎం. ఎ. ఎల్. కాలేజి ప్రిన్సిపాల్) గార్లను అకడమిక్ కౌన్సిల్ ఎన్నుకున్నది.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఎగుమతుల అభివృద్ధి

రాష్ట్ర ఉద్యోగులతో కేంద్ర వాణిజ్య ఉపమంత్రి చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెం 16: ఆంధ్రప్రదేశ్ నుండి ఎగుమతుల అభివృద్ధిని గూర్చి రాష్ట్ర ప్రభుత్వముతోను, ఉద్యోగులు వాణిజ్య ప్రతినిధులలో చర్చించే నిమిత్తము కేంద్ర వాణిజ్య ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు ఇక్కడికి వచ్చారు.

చర్చలు చాలా సద్భావ వాతావరణములో జరిగినట్లు సమావేశానంతరము శ్రీ రామస్వామి పత్రికాప్రతినిధులతో చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌నుండి ఎగుమతులను సంపాదించుటలో అవసరమైన సహాయం అంతా చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, డా. చెన్నారెడ్డి (ఆర్థిక మంత్రి) వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి హామీ ఇచ్చి వున్నట్లు శ్రీ రామస్వామి చెప్పారు.

రాష్ట్రాలు కూడా ఎగుమతుల అభివృద్ధి విషయం అనుక్షణ తీసుకోవడము అవసరమని, వారిపైన కూడా బాధ్యతవున్నదని నచ్చచెప్పడానికి తాము ఆంధ్రప్రదేశ్‌కు వచ్చామని శ్రీ రామస్వామి చెప్పారు.

మొత్తము ఎగుమతులు రు 888 కోట్లలో ఆంధ్రప్రదేశ్ నుండి రు 50 కోట్లవరకు వున్నట్లు కొంచెము శ్రద్ధవహిస్తే దానిని రు 100 కోట్లు చేయవచ్చునని ఆయన అన్నారు: అయితే ఈ సందర్భమున కొన్నిచర్యలు తీసుకుంటే రు 150 కోట్లవరకు హెచ్చించవచ్చని పారిశ్రామికవేత్త శ్రీ టి. రామకృష్ణయ్య చెప్పారు.

రు 1.5 కోట్ల విలువగల పొగాకును ఖరీదుచేసి ఇబ్బందుల్లోవున్న పొగాకు వుత్పత్తిదార్లకు ప్రభుత్వ వాణిజ్యసంస్థ ఆదుకోగలదని శ్రీ రామస్వామి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా గుంటూరులో 200 మిలియన్ పౌండ్ల పొగాకు ఉత్పత్తి అవుతోందనీ ప్రభుత్వ సహాయంతో నిమిత్తము లేకుండానే ఇబ్బందుల్లోవున్న ఉత్పత్తిదార్లను ఆదుకోగలశక్తి వారికి ఉందనీ కేంద్ర ఉపమంత్రి చెప్పారు.

సక్రమంగా ఏర్పడి పడిచేయడల ఎన్ని పరిశ్రమలకైనా లైసెన్సులు ఇవ్వడానికి సిద్ధముగావున్నట్లు శ్రీ రామస్వామి చెప్పారు.

రాష్ట్రాన్లోలో ఎగుమతి ప్రోత్సాహ సంఘాన్ని ఏర్పాటు చేయడానికి తాము వచ్చినట్లు ఆయన తెలియచేశారు. ముఖ్యమంత్రి అధ్యక్షులుగావుంటే ఈ సంఘానికి హోదా ఎక్కువై, అవసరమైన సమన్వయం ఉంటుందన్నారు.

భారతీయ ఎగుమతులను సంవత్సరానికి రు 1020 కోట్లవరకు తీసుకొనివెళ్లాలని శ్రీ రామస్వామి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆర్థికమంత్రి డా॥ యం. చెన్నారెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, వర్తకప్రతినిధుల సమావేశములో మాట్లాడుతూ ఎగుమతులను వృద్ధిచేసుకొని విదేశీ ద్రవ్యమును సంపాదించడము అత్యంత అవసరమని కేంద్ర ఉపమంత్రి చెప్పారు. ముఖ్యమైన పారిశ్రామిక కేంద్రాలలో ఎగుమతిదార్ల మండలులను శిక్షణకేంద్రాలను ఏర్పాటు చేయాలని, అంతేగాక ఎగుమతి మండలులు ఎగుమతి వ్యాపారస్థుల సంఘాలనుకూడా ఏర్పాటు చేయాలని శ్రీ రామస్వామి సూచించారు.

మద్రాస్ మార్కెట్ సమీక్ష

మద్రాస్, డిసెంబరు 12: ఈ వారము ఉత్తర ఆర్కాట్, దక్షిణ ఆర్కాట్ కేంద్రాలకు చేరుతున్న కొత్తపంట ఎక్కువగా వచ్చింది. తిరువన్నామలైకి రోజుకు 1500 నుండి 2000లు, తిండివనము కేంద్రానికి 2000నుండి 3000ల బస్తాలు వచ్చినట్లు తెలిసింది. విల్లుపురం, వృద్ధాచలం, తిరుకోయిలూర్‌లకు కూడా సరుకు విరివిగానే వచ్చింది.

మద్రాస్‌కు రోజు వారీ 700 నుండి వెయ్యి బస్తాల వరకు వచ్చాయి. వారాంభములో రు 92—93లు ఉన్న పక్కా ధర వారాంతానికి రు 96—97 అయింది. ఉత్తర ఆర్కాట్, దక్షిణ ఆర్కాట్ కేంద్రాలలో పక్కాధరలు రు 92—94 నుంచి వారాంతానికి రు 96—97 అయింది. వరుకు రాక దారాళముగా ఉన్న పప్పు ధర, మూడు ధరలు పెరిగాయి. మూడు ధరలు వారం ప్రారంభము కొంచెము సుళువుగా ఉన్నాయి కాని బొంబాయి, ఆదనిలో ధరలు పెరిగినందున సరుకు కలకత్తా నుండి, స్థానిక కొనుగోలుదార్ల గిరాకీ ఎక్కువనుబట్టి మూడు ధరలు 231తో ప్రారంభమై 243తో ముగిశాయి.

కంట్రోలు వస్త్రాల సరఫరా

రాష్ట్రం, జిల్లాస్థాయిలో విజిలెన్సు సంఘాలు

హైదరాబాద్, డిసెంబర్ 16: కంట్రోలుచేసిన వస్త్రాలు ఎల్లా సప్లయి అవుతున్నదీ గమనిస్తూ, కొరతలను, కంట్రోలు చేసినటువంటివీ, చేయనటువంటివీ వస్త్రాల ధరవరలను టెక్స్‌టయిల్ కమిషనర్‌కు తెలియజేస్తూ వుండేవిమిత్తము దేశం అంతటా రాష్ట్రస్థాయిలోను జిల్లాస్థాయిలోను విజిలెన్సు సంఘాలను ఏర్పాటుచేయనున్నట్లు కేంద్ర వాణిజ్య ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థికమంత్రి డా. యం. చెన్నారెడ్డి అధ్యక్షులుగా విజిలెన్సు సంఘం ఏర్పాటు కాగలదని అన్నారు. ఉత్పత్తిదార్లు, టోకు వర్తకులు, వాడకముదార్లనుండి ఈ సంఘములో సభ్యులు వుంటారు.

ఎప్పటికప్పుడు కేంద్ర విజిలెన్సు సంఘానికి తెలియజేస్తూ వుండవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరినట్లు శ్రీ రామస్వామి చెప్పారు.

పత్రికా ప్రతినిధులతో శ్రీ రామస్వామి ఇంకా ఇలా చెప్పారు: "ప్రజలకు మామూలుగావాడే వస్త్రాలను చౌకగా అభిలషించే నిమిత్తము ప్రభుత్వము మిల్లుధోవతులు, పీలెలు, లాంగ్‌క్లాత్ షర్టింగ్ వుత్పత్తి విక్రయాలపై ఆక్టోబరునుండి కంట్రోలు అమలు జరిపింది. ఇటీవల డిల్లుకూడా కంట్రోలు క్రిందకు తీసుకొనిరాబడింది. ఎగుమతులు, దక్షిణ అవసరాలుపోగా మిగిలిన వుత్పత్తిలో ఇది 50% వుంటుంది 1963లో వస్త్రోత్పత్తి 4433 మిలియను మీటర్లు వుంది. ఈలెఖను 2000 మిలియను మీటర్లు వస్త్రాలకు కంట్రోలు వర్తిస్తుంది. ఇది గతములో ఈ రకాల వుత్పత్తికంటే 8 నుంచి 10% వరకు అధికముగా వుంది."

1964 లో మిల్లువస్త్రాల వుత్పత్తి అధికము అవుతూవున్నదనీ, జనవరినుండి అక్టోబరువరకు ఆ క్రమము సంవత్సరం కంటే 218.8 మిలియను మీటర్లు ఎక్కువ అయిందని కేంద్ర ఉపమంత్రి తెలియజేశారు.

కంట్రోలును కట్టుదిట్టముగా అమలు జరిపేమిత్తము తమ అధ్యక్షతక్రింద కేంద్ర వాడకముదార్ల విజిలెన్సు సంఘం ఏర్పడినట్లు శ్రీ రామస్వామి వెల్లడించారు.

చతుర్థప్రణాళిక అమలును 5 సంవత్సరాలు ఆపాలి

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం తీర్మానం: ప్రైవేటురంగమును ప్రోత్సహించాలని కోర్కె

హైదరాబాద్, డిశంబర్ 17: ప్రభుత్వ రంగంలో యింతవరకు పెట్టిన పెట్టుబడులను సమీకరించుకొని గట్టి చేసుకునేందుకు వీలుగా చతుర్థ పంచవర్ష ప్రణాళికను 5 ఏండ్లపాటు ఆపివుంచవలసిందిగా కోరుతూ రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గము తీర్మానించింది.

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశము మొన్న జరిగింది. ఏ సంవత్సరాల అనంతరము ఉత్పత్తిదారులు, పంపిణీదారులతోను, ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని శాఖలతోను సంప్రదించి నూతన ప్రణాళికను రూపొందించవలసికూడా రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గము కోరింది.

దేశాన్నంతటిని ఆర్థిక వ్యవస్థదృష్ట్యా ఒకటిగా భావించాలని, పర్మిట్లు, లైసెన్సులు, కోటాలేవీలేకుండా చేయడంద్వారా ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించవలసికూడా సమావేశము కోరింది.

కంట్రోలును ఎత్తివేయం, స్వేచ్ఛా వ్యాపారాన్ని అనుమతించడమొక్కటే ఆహార కొరత, అధిక ధరల సమస్యకు పరిష్కార మార్గమని రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గము పేర్కొన్నది. గోదావరి నదిపై రైలు-రోడ్డు వంతెనను, ధవళేశ్వరమువద్ద బరాజ్‌ను నిర్మించాలికూడా కోరింది.

స్వతంత్రపార్టీ పార్లమెంటరీ బోర్డు

హైదరాబాద్, డిసెంబర్ 17: ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గము శ్రీ జి. చక్రన్న, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి, శ్రీ జి. పానుమంతరావు సభ్యులుగా రాష్ట్ర పార్లమెంటరీ బోర్డును ఏర్పాటుచేశారు. బోర్డు డిసెంబరు 26 న నిడుబ్రోలులో సమావేశమవుతుంది.

న్యూఢిల్లీ, డిశంబర్ 15: వేతనమండలి ఉన్న ఉక్కు ఫ్యాక్టరీలు మినహా ఇంజనీరింగు పరిశ్రమలకు ప్రభుత్వం ఒక వేతన నిర్ణయ మండలిని ఏర్పాటుచేసింది.

నేడు కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ వేతనమండలి ఏర్పాటుకు ప్రభుత్వముచేసుకున్న తీర్మానం ప్రతిని రాజ్యసభకు సమర్పించారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 51

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1965 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 x 10 cms. Indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview.

Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 P (Rs. 1.87 P for Scheduled Castes and Scheduled Tribes) 18th January, 1965 (1st February, 1965 for applicants from abroad).

Post at Sl. No. 8 permanent. Posts at Sl. Nos. 2, 4, and 11 permanent but appointment on temporary basis. Posts at Sl. Nos. 1, 3, 7, 9, and 13 temporary but likely to be made permanent. Posts at Sl. Nos. 5, 6, and 12 temporary but likely to continue. Post at Sl. No. 10 temporary.

One post at Sl. No. 7 reserved for Scheduled Castes, if such suitable candidate available otherwise treated as unreserved. Post at Sl. No. 12 reserved for Scheduled Tribes candidates who alone need apply.

1. ONE LECTURER IN PHARMACOLOGY, ARMED FORCES MEDICAL COLLEGE, POONA, MINISTRY OF DEFENCE. Pay Rs. 530—30—650 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Private practice of any kind not allowed. Age 40 years & below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. Must be registered on a State Medical Register. (ii) Post-graduate qualification in Pharmacology, e.g., M.D./Ph.D./D.Sc./M.Sc. in Pharmacology or MRCP/MD with Pharmacology as special subject. (iii) About three years' teaching experience as Demonstrator/Registrar in a Medical College/teaching hospital.

2. ONE LADY LECTURER IN PAEDIATRICS, KALAVATI SARAN CHILDREN'S HOSPITAL, NEW DELHI. CATEGORY E, CENTRAL HEALTH SERVICE. Pay Rs. 530 p.m. in the scale of Rs. 325—25—500—30—590—EB—30—800 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Private practice of any kind not allowed. Age 30 years & below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Post-graduate qualification in Paediatrics, e.g., M.D. (Medicine) with D.C.H., or M.R.C.P. with D.C.H., or M.S./M.R.C.P. with Paediatrics as special subject. (iii) About three years' teaching experience as Demonstrator/Registrar or in an equivalent post in a Medical Teaching Institution.

3. ONE LECTURER IN ANAESTHESIA, MAULANA AZAD MEDICAL COLLEGE, NEW DELHI. CATEGORY E, CENTRAL HEALTH SERVICE. Pay Rs. 530 p.m. in the scale of Rs. 325—25—500—30—590—EB—30—800 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150/- p.m. Private practice of any kind not allowed. Age 30 years & below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Post-graduate qualification in Anaesthesiology, e.g., M.S., F.R.C.S., with D.A., F.F.A. (R.C.S.) or equivalent. (iii) About three years' experience as Registrar/Demonstrator/tutor in a teaching institution.

4. ONE CIVIL ASSISTANT SURGEON GRADE I, HIMACHAL PRADESH GOVERNMENT. CATEGORY E POST, CENTRAL HEALTH SERVICE. Pay Rs. 325—25—500—30—590—EB—30—800 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Private practice of any kind not allowed. Age 30 years and below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) About two years' experience as House surgeon or in private practice or in public health.

5. ONE NUTRITION ADVISER, DIRECTORATE GENERAL OF HEALTH SERVICES. Pay Rs. 1300—60—1600. Private practice of any kind not allowed. Age 50 years & below. Qualifications essential (i) Doctorate in Biochemistry or Nutrition. (ii) Three to four years' experience of carrying out post-graduate research work in Biochemistry/Nutrition. (iii) Ten to twelve years' administrative and technical experience of working in a responsible capacity in a Government or semi-Government Organisation dealing with Nutrition. (iv) Experience in conducting meetings, drafting agenda, proceedings of meetings, reports, etc. (v) Experience in Applied Nutrition viz., conducting publicity, supplementary feeding of vulnerable groups, drawing low-cost nutrition diets, etc.

6. ONE SENIOR SCIENTIFIC OFFICER, DIRECTORATE GENERAL OF HEALTH SERVICES. Pay Rs. 400—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Private practice of any kind not allowed. Age 35 years and below. Qualifications essential (i) M.Sc. degree in Nutrition or Biochemistry. (ii) Practical experience in field work, viz., Diet and Nutrition Surveys, evaluation surveys, supplementary feeding of children, etc. (iii) Administrative experience in office work relating to Nutrition and allied subjects and experience in conducting meetings.

7. THREE INSPECTING OFFICERS IN THE RESEARCH AND DEVELOPMENT ORGANISATION, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years for all including Govt. servants. Qualifications essential: *For one post* (i) Degree in Electrical Engineering or equivalent. (ii) About three years' experience in aircraft electrical installations during production/overhaul/maintenance in an approved establishment or factory. *For second post* (i) Degree in Instrument technology or equivalent. (ii) About three years' experience in the production/overhaul/maintenance of instruments preferably pertaining to aircrafts in an approved establishment or factory. *For third post* (i) Degree in telecommunication engineering/electronics or equivalent. (ii) About three years' experience in production/maintenance/overhaul of electronic equipment preferably as applied to aircraft and aviation in an approved establishment or factory.

8. ONE LECTURER (SENIOR SCALE) IN ELECTRICAL ENGINEERING, DELHI POLYTECHNIC, DELHI. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 years & below. Qualifications essential (i) Degree in Electrical Engineering from a recognised University or equivalent. (ii) About three years' professional and teaching experience. (May be waived in the case of those persons who possess a post-graduate qualification).

9. ONE SENIOR SCIENTIFIC OFFICER, GRADE II, DEFENCE RESEARCH & DEVELOPMENT LABORATORY, HYDERABAD, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) Degree or equivalent Diploma in Mechanical/Automobile Engineering from

పారిశ్రామిక ప్రదర్శన మంత్రి సంతృప్తి

విజయవాడ, డిశంబరు 17: కార్మిక శాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శుక్రవారం సాయంత్రము ఇక్కడ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనాన్ని తిలకించారు.

మంత్రి అన్నిశాలలను సందర్శించి, ప్రదర్శనకు పెట్టిన వస్తువులను చూచి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థానిక పారిశ్రామికవేత్తలు ఉత్పత్తిచేసిన కొన్ని వస్తువులు అసక్తిదాయకముగా వున్నవని, కోస్తాజిల్లాల వారికి ఇది చక్కటి ప్రదర్శనశాల - కాగలదని, పిన్నతరగతి పారిశ్రామికవేత్తలకు యిది ఉత్తేజాన్ని, ప్రోత్సాహాన్ని కలుగజేయకలదని ఆయన అన్నారు.

గతనెల 22 వ తేదీన ప్రారంభమైన యీ ప్రదర్శనను యింతవరకు 20 వేలమంది ప్రజలు తిలకించారని అనధికారికంగా తెలుస్తున్నది. ప్రదర్శనము ముగింపుతేదీ మరో 5 రోజులు, అంటే డిశంబరు 27 వ తేదీవరకు పొడిగించడానికి నిర్వాహకులు నిర్ణయించారు.

సంస్థ అధ్యక్షుడి ప్రధానాళికా మంత్రిగా శ్రీ టాండన్ యాచేత ప్రధాన న్యాయమూర్తి సర్. జాన్ ఐస్లీ ఈనెల 12 న ప్రమాణస్వీకారం చేయించారు. యు. పి. ఐ]

సిబ్బంది రాజకీయాలలో పాల్గొనరాదనే నిబంధన

రాజ్యాంగ విరుద్ధమని జీవిత భీమా సంస్థపై కేసులో బొంబాయి హైకోర్టు నిర్ణయం

బొంబాయి, డిసెంబరు 14: జీవిత భీమాసంస్థ సిబ్బందిలో ఎవరూ రాజకీయ పక్షాలలో సభ్యులుగా వుండరాదనీ, రాజకీయ ఉద్యమాలలో గానీ, కార్యకలాపాలలో గానీ పాల్గొనరాదనీ, ఆ సంస్థ నియమావళిలోవున్న 25(1) నిబంధన రాజ్యాంగవిరుద్ధమని బొంబాయిహైకోర్టు నేడు నిర్ణయించింది.

ఈ రీత్యా హైకోర్టు భీమా సంస్థ సిబ్బంది సంఘమూ, శ్రీయుత థామస్ జోషీ సంస్థపీఠాధిపతీ, ఇతరులమీదా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను అనుమతించింది.

గత సార్వత్రిక ఎన్నికలలో శ్రీ జోషీ ఒక రాజకీయపక్షం తరపున ప్రచారం చేశారని జీవిత భీమా సంస్థ అయనపై నేరారోపణ చేయుటంతో ఈ వివాదం ఉత్పన్నమయింది.

జీవిత భీమాసంస్థ సిబ్బంది భారత పౌరులనీ, కనుక రాజ్యాంగంలోని 19 (1)(బి), (సి) నిబంధనల ప్రకారం వారికిగల హక్కులను తీసివేసే అధికారం ఎవరికీ లేదనీ శ్రీజోషీ తరపున వాదించబడింది.

సిబ్బంది రాజకీయాలలో పాల్గొనకుండా నియమావళిలో సహేతుకమైన నిబంధనలు ఉన్నవనీ, కేంద్రప్రభుత్వ సివిల్ సర్వీస్ నిబంధనలను అనుసరించే ఇవి ఉన్నవనీ, సంస్థ కార్యకలాపాలు రాజకీయాల ప్రమేయంతో కుంటుపడకుండా సజావుగా జరగటానికి ఇవి అవసరమనీ, సిబ్బందికీ సంస్థకూ ఉద్యోగం విషయమై గల ఒప్పందం (కాంట్రాక్టు) ప్రకారం ఈ నిబంధనలు ఏర్పడినప్పుడు ఆ ఒప్పందానికి భాగస్వాములైనవారు వాటివల్ల తమ ప్రాథమిక హక్కులు పోయినవని అనే వీలు లేదనీ, ప్రతివాదుల తరపున వాదించబడింది.

ఈ కేసును విచారించిన న్యాయమూర్తి మోడీ ఉభయ వాదనలూ విన్నమీదట తొంభై పేరాలున్నట్లు తీర్పు ఇచ్చారు.

నిర్ణయం చేస్తుంది. ప్రాజెక్టు నివేదికలను తయారు చేయవలసిందిగా కన్‌సార్టియంవారిని కోరుతుంది. ఉక్కుమిల్లు నిర్మాణం విషయంలో బాధ్యత గూడా నిర్ణయింప బడుతుంది.

ప్రాజెక్టు నివేదిక అందిన అనంతరం దానిని ఆమోదించిన అనంతరం భారత ప్రభుత్వం ఈ ఉక్కు కర్మాగారం నిర్మాణపు ఖర్చులను గూర్చిన పథకం అందజేయవలసిందిగా కన్‌సార్టియంను కోరుతుంది. ఆ తర్వాత నిర్మాణపు పనులు ప్రారంభం కాగల వీలు ఏర్పడుతుంది.

దుర్గాపూర్ కర్మాగారం విస్తరణ సమస్య

న్యూఢిల్లీ, డిశంబరు 16: దుర్గాపూర్ కర్మాగారం విస్తరణకు సంబంధించిన వ్యవహారం బ్రిటిష్ మంత్రి శ్రీమతి బార్బరా కాజిల్ ఇక్కడ నచ్చినప్పుడు ఖరారు చేయబడుతుంది.

శ్రీమతి కాజిల్ ఇక్కడకు జనవరి మధ్యలో రావచ్చు ననుకుంటున్నారు.

ఈ వ్యవహారంలో ఉక్కుశాఖ కార్యదర్శి శ్రీ హాంపు గతవారంలో లండన్‌కు పోవలసి వున్నదిగాని, అది పడలేదు.

ఈ విస్తరణ కార్యక్రమానికి సంబంధించిన అల్పమైన అభిప్రాయ భేదాలు ఏవో కొన్నివున్నా, అని ఇప్పుడు బ్రిటన్‌లోనే చక్కదిద్దబడు తున్నాయి.

టిటాఘర్ పురపాలక సంఘం

సభ్యులుగా తి గురు ఆంధ్రుల ఎన్నిక

టిటాఘర్, డిశంబరు 16: టిటాఘర్ పురపాలక సంఘ సభ్యులుగా ముగ్గురు ఆంధ్రులు శ్రీయుతులు వై. తరణిరావు, వై. గురుమూర్తి, రఘువాధపాత్రోగార్లు ప్రప్రథమంగా ఎన్నికైనారు.

ఈ సందర్భమును పురస్కరించుకొని శ్రీ ప్రేమానందం అధ్యక్షతన ఇటీవల అభినందన సభ జరిగినది. పై ముప్పురు కౌన్సిలర్లను అభినందిస్తూ, వారి ప్రజాసేవా నిరతిని ప్రశంసిస్తూ శ్రీ హనుమంతరావు, డా॥ ఆయా, డా॥ ఇస్పాక్ మొదలైనవారు ప్రసంగించారు. సన్మానితులు ముప్పురు కృతజ్ఞతలను వెల్లడిస్తూ ప్రసంగించారు. 'తరుణ సాహిత్య సమితి' తరపున శ్రీరామజోగి, సత్యనారాయణ, శంకరరావు మున్నగువారు పై ముగ్గురు కౌన్సిలర్లను పూలమాలాలంకృతులను చేశారు.

ఉబ్బసము నకు
నోఆస్తమా పౌడరు, పిల్సు, సిరప్, రేడికోపిల్సు
రేడికోసిరప్, వాడినయడల ఎంతకఠినమైన
ఉబ్బసమైనను నయమగును
మీ కెమిష్టును అడగండి లేదా మాకువ్రాయండి
కల్పతరు ఫార్మసీ (రిజిష్టరు) రాజమండ్రి

18-12-64 మొదలు శ్రీ కృష్ణాలో
మింట్ జంక్షన్ (మద్రాసు) ఫోన్: 32293
వింటే భారతం వినాలి; చూస్తే శ్రీ కృష్ణార్జున యుద్ధం చూడాలి;

మద్రాసులో ప్రప్రథమంగా ప్రదర్శింపబడుచున్న చక్కని వర్ణములు గల గొప్ప పౌరాణిక చిత్రం.
జయంతి పిక్చర్స్ వారి
శ్రీ కృష్ణార్జున యుద్ధం తెలుగు
రోజూ 3 ఆటలు
తారాగణము: నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, శ్రీరంజని, ఎస్. వరలక్ష్మి మొదలగువారు.
నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి, Bsc, (Hons)
మద్రాసు సిటి: శ్రీ లక్ష్మి ఫిలింస్ రిలీజ్. ఫోన్: 24675

జనతావారి
బటులేక్స్
తీయని విరేచనకారి
చాకొలెట్

పండిత శ్రీ గోపాలాచార్యులవారి
ఓషామృతరి
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

వరంగల్లులో హెచ్చుధరకు ధాన్యాల కొనుగోలు

పట్టణ సహకారసంస్థల చర్య: చౌకడిపోల సప్లయిలకు ఏర్పాట్లు

(స్వకీయ విలేఖరి) వరంగల్లు, డిసెంబరు 16:

వరంగల్లు మార్కెటింగ్ సహకారసంఘంవారు, హోల్‌సేల్ కోఆపరేటివ్ జనరల్ స్టోర్సువారు కలిసి ప్రభుత్వం నిర్ణయించినదానికంటె మూడు రూపాయలు హెచ్చుధర చెల్లించి మార్కెట్‌లో అన్నిరకాల ధాన్యం కొనుగోలు చేశారు.

స్థానిక వర్తకులతో పోటీపడి, వీరు ఇలా రెండులక్షల రూపాయలకు సుమారు 6500 బస్తాల ధాన్యం కొన్నారు.

హోల్‌సేల్‌స్టోర్సు అధ్యక్షులు శ్రీ జి. రాధాకృష్ణ, సొసైటీకార్యదర్శి శ్రీ సీతాంబరరావుగార్లు, తాము ఇలా ఎందుకు ఈ ధాన్యం కొనవలసివచ్చింది కిందివిధంగా వివరించారు.

"ఈ రెండూ సహకారసంస్థల డిపోలకు, చౌకదుకాణాలకు సొసైటీకి 10,000 క్వింట్వాల్సు, స్టోర్సుకు 50,000 క్వింటాల్సు ధాన్యం అవసరం. వానికి సప్లయిలను ప్రభుత్వం నిలుపుచేసింది. సప్లయిలకోసం వర్తకులను అడిగినా ప్రయోజనంలేకపోయింది. అందువల్ల సన్నకారులకు క్వింటాల్‌కు 46 రూపాయల ధరను ప్రభుత్వం నిర్ణయించినా మేము 49 రూపాయలచొప్పున మార్కెట్‌లో కొనిచేయక తప్పలేదు. జిల్లాకలెక్టరుమన కలుసుకొనగా, ఆయన బ్లాక్‌మార్కెట్ జరిగితే ప్రాసిక్యూషన్ జరుగుతుందనే ఉత్తరువులు జారీచేశారు. దానిమీద వర్తకులు ఏమీ చేయకుండా వుండిపోయారు. అందువల్ల చౌకదుకాణాలు నిర్వహించడానికి, అవసరమైన సరుకుకోసం మేము మార్కెట్‌లో ప్రవేశించక తప్పలేదు."

వరంగల్లు వాణిజ్యమండలివారు శ్రీ సిద్దంశెట్టి రామనాథంగారి అధ్యక్షతను నిన్న సమావేశమై వర్తకులు అన్నిరకాల ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మాత్రమే ఖరీదుచేయాలని, ఏకగ్రీవంగా తీర్మానించారు. మండలి కార్యదర్శి శ్రీ ఆర్. ఎం. లింగంగారు మాట్లాడుతూ ధాన్యం మార్కెట్‌లో వద్దు కొనడానికి ఆరురోజుల వారంలో రెండు రోజులు సహకారసంఘాలకు కేటాయించాగని అన్నారు. అడితారులు, కమీషన్ వర్తకులు రైతులతరపున ధాన్యం విక్రయించే ఏజెంట్లు లేక వారికి రాగలనష్టం ఏమీ వుండదన్నారు. అయితే సహకారసంఘాలు సరాసరిని గ్రామాలలో రైతులనుంచి కొనుగోలు చేసినప్పుడు మాత్రం వీరికి వ్యాపారం పోతుందన్నాడు.

పట్టణంలో గత నాలుగురోజులుగా చౌకడిపోలదగ్గర సరుకు విల్వ వుందని సూచించే బోర్డులు కనిపించడంలేదు. హఠాత్తుగా ఒక్కడుఫా పేలురకం పాతబియ్యం మాయమైపోయి, కొత్తని అదేరకం మార్కెట్‌కు వచ్చాయి. ధరకూడా పాలవానిధర క్వింటాల్‌కు 77 రూ. చొప్పున అమ్ముతున్నారు. ప్రభుత్వం పాతబియ్యం క్వింటాల్ 74.55 రూ. లుగా ధర నిర్ణయించినసంగతి ఈ సందర్భంలో గుర్తించుకొనాలి.

ఐదవ ఉక్కు కర్మాగారం

ఈవారంలో మిగిలిన ఇబ్బంది పరిష్కారం

న్యూఢిల్లీ, డిశంబర్ 17: ఐదవ ఉక్కు కర్మాగారం నిర్మాణం విషయమైవున్న మిగిలిన ఒక్క ఇబ్బంది ఈవారంలో తొలగింపబడి ఒప్పందంమీద సంతకాలకు అనువైనమార్గం చేయబడుతుంది.

ఈ కర్మాగారం నిర్మాణం విషయంలో సహకరించనున్న ఆంగ్లో-అమెరికన్ కన్‌సార్టియం ప్రతినిధులు గతమాసంలో ఇక్కడకువచ్చి వెళ్లారు. వారు అప్పుడు ఒప్పందపు ముసాయిదాను ఒకదానిని ఇక్కడ ఇచ్చి వెళ్లారు. ఆ ముసాయిదా ఆధారంగా భారత ప్రభుత్వ ప్రతినిధులకు, ఆ కన్‌సార్టియం వారికి మధ్య మంతనాలు సాగుతున్నాయి.

ఇప్పుడు ఇందులోవున్న చిక్కు ఒక్కటి మాత్రమేవుంది. అది పన్నులకు సంబంధించింది.

ఇప్పుడువున్న ముసాయిదా ఒప్పందం ప్రకారం ఈ ఐదవ ఉక్కుమిల్లుకు తగిన స్థలాన్నిగాని, లేక స్థలాలను గాని సిఫార్సుచేసే అధికారాన్ని భారతప్రభుత్వం కన్‌సార్టియమ్‌కు అప్పగిస్తుంది. ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజనీరింగు ప్రతిపాదన గూడా వారే చేస్తారు.

ఇవి తేలిక తర్వాత ప్రభుత్వం స్థలం నిర్ణయం చేస్తుంది. ప్రాజెక్టు నివేదికలను తయారు చేయవలసిందిగా కన్‌సార్టియంవారిని కోరుతుంది. ఉక్కుమిల్లు నిర్మాణం విషయంలో బాధ్యత గూడా నిర్ణయింప బడుతుంది.

ప్రాజెక్టు నివేదిక అందిన అనంతరం దానిని ఆమోదించిన అనంతరం భారత ప్రభుత్వం ఈ ఉక్కు కర్మాగారం నిర్మాణపు ఖర్చులను గూర్చిన పథకం అందజేయవలసిందిగా కన్‌సార్టియంను కోరుతుంది. ఆ తర్వాత నిర్మాణపు పనులు ప్రారంభం కాగల వీలు ఏర్పడుతుంది.

మొలలను అణచివేసే కొత్త విధానం

దురదను పోగొట్టి — త్వరితంగా నొప్పిని నివారించును.

క్రొవ్వుమంగా, విజ్ఞానం ఒక కొత్త ఔషధమును కనిపెట్టినది. దానికి నొప్పి లేని కొత్త విధంగా మొలలను అణచుటకు, దురదను నెమ్మదిగా కాదులను చిదిపి, తొలిపిన పోగొట్టుటకు ఆశ్చర్యకరమైన శక్తి గలదు. పార్శ్వ పర్యవేక్షణయందు కోరదగు ఈ విధంగా ఖరీదైన వరదనని — నొప్పి, దురద క్షణంలో నివారించినది. మెల్లగా నొప్పి పోవుచున్నచోట మొలలు అణిగి పోవుట వంటివంటుంది.

అన్నిటిని మించిన అత్యాశ్చర్యకర విషయమేమనగా 18-20 సర్లనుంచి పిలవున్న వ్యాధుల వరకట్టంలో ఈ నివారణ పరిచయమైనది.

ఈ రహస్యం, ఒక కొత్త నివారణవర్గం అయోడైడ్ ఒక రోగనిర్ణయమైన పరిశోధన పంపిణీ కనిపెట్టబడ్డది.

ఈ కొత్త నివారణ వర్గం అయింట్ మెంటు రూపంలో సమర్పించ బడినది. దాని పేరు ప్రివేషన్ హెచ్ మెంటు పూర్తిగా అణచి వేయుటకు రోగి దానిపోటు, ప్రివేషన్ హెచ్, క్షణవరణ వారిని నొప్పి లేకుండా కొరిగించివేస్తుంది.

మీద మూలాధారపర్ల కారణమవుచున్న ఉపకం ప్రివేషన్ హెచ్ గురించి ఉపక చిన్న పుస్తకం కోసం (శుల్గీసు, శెలగు, రాసలో అడిగినను.) వేరే ఈ విధనామాన వ్రాయుంది: — డిపార్ట్‌మెంట్, 46 క్వాన్సి మేన్స్ అండ్ కం, లిమిటెడ్, పోస్టు బాక్స్ నం. 870, బొంబాయి - 1.)

ప్రివేషన్ హెచ్ (క్రీడర్ మార్కుడ్)

రాజమండ్రి మ్యునిసిపాలిటీ
ఆర్. సి. ఎఫ్. 3 నెం. 11921-64
ప్రకటన
రాజమండ్రి పట్టణములో వీధులయందు మునిసిపల్ లైసెన్సు లేకుండా లిరుగు కుక్కలను బంధించు ఉద్యోగము ఖాళీగా యున్నదని తెలియచర్చడమైనది. దానిని నిర్వర్తించుటకు ఇష్టపడువారు ఆఫీసు పనిచేయుకాలములో మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారులను కలుసుకొని మిగిలిన విషయములు తెలుసుకొన వచ్చునని తెలియచర్చడమైనది.
ఠాకూర్ లాల్,
మునిసిపల్ కమీషనరు.

సరిహద్దులవెంట అణ్వాస్త్రపు గనులు: పశ్చిమజర్మనీ పథకం

పెక్కు నాటో దేశాల ఆమోదం: రక్షణ మంత్రుల చర్చల వివరాలు

పారిస్, డిసెంబరు 16: కమ్యూనిస్టు రాజ్యాలతో తమకుగల సరిహద్దుల పొడవునా అమెరికా అదుపు అజమాయిషీలలో వుండే "అణ్వాస్త్రగనులు" నాటడానికి పశ్చిమజర్మనీ రూపొందించుకున్న పథకంగురించి నాటో కౌన్సిల్ ప్రతినిధులు నేడు వివరించారు.

నాటో మంత్రిమండలి సమావేశంలో ప్రసంగిస్తూ పశ్చిమజర్మనీ రక్షణమంత్రి శ్రీ హెర్వాన్ హోసబ్ పశ్చిమజర్మనీ ప్రతిపాదించిన పథకంపై చాలావరకు అంగీకారం కుదిరినట్లు తమ సంతృప్తిని ప్రకటించారు. తమ ప్రసంగంలో ఈ అణ్వాస్త్రగనుల పథకంగురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు నాటో ప్రతినిధి వర్గాలవారు చెప్పారు. కాని పశ్చిమజర్మనీ రక్షణశాఖ ప్రతినిధిమాత్రం తమ మంత్రి స్థూలంగా అగ్రశ్రేణి కీలకరక్షణ పథకంగురించే మాట్లాడినట్లు తెలిపారు.

పశ్చిమజర్మనీకి 625 మైళ్ల పొడవున తూర్పువైపు సరిహద్దు కలదు. ఈ మేర అణ్వస్త్రగనులు ఏర్పాటుచేస్తే అది ఆత్మరక్షణ కుద్దేశించినట్లే అవుతుందని నాటో వర్గాలవారు వెల్లడించారు. ఇని వాటంతటవే ప్రేలవని అమెరికన్ అధీనంలోనే వుంటాయని సూచించారు.

సంయుక్తాధ్యక్షాన అణ్వస్త్రబలాన్నివుంచే ప్రతిపాదన గురించిన తగవు మరుగున పడిపోతున్నదని నాటో సమావేశం రెండవరోజు ధోరణి సూచిస్తున్నది. విదేశీ మంత్రులకు బదులు రక్షణమంత్రులు చర్చలు సాగిస్తున్నారు. అనలు ఈ సమస్యపై మూడు రకాల భావాలున్నాయి.

అమెరికా, బ్రిటన్, పశ్చిమజర్మనీ, ఇటలీ హాలెండ్, ఈ ఐదు దేశాలు ఏదో ఒక రకమయిన సంయుక్తాధ్యక్షానికి సుముఖంగా వున్నాయి. ఫ్రాన్స్, నార్వే, డెన్మార్క్, బెల్జియం కారణాలవల్ల ఈ పథకాన్ని వ్యతిరేకిస్తున్నాయి. కెనడా బెల్జియం, ఈ సమస్యపై నాటోలో చీలికలు నివారించ జూస్తున్నాయి.

నేటి సమావేశంలో ఫ్రెంచి రక్షణమంత్రి శ్రీ మెస్మర్ అణ్వస్త్ర ప్యూహంపై ఫ్రెంచి దృక్పథాన్ని వివరించారు. దాడి జరిగితే తక్షణం పెద్దఎత్తున ప్రతీకారం చేయాలని పునరుద్ఘాటించారు. అణ్వస్త్రాలను చిట్టచివరలో ప్రయోగించడం ఫ్రాన్స్‌కు నచ్చదన్నారు.

నాటో సభ్యత దేశాలు ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో రక్షణకు 75941 మిలియన్ డాలర్లు ఖర్చుచేయడం అపూర్వమైన విషయం. నిరుటికంటె 3290 మిలియన్ డాలర్లు అధికం. ఒక్క అమెరికాయే 54339 మిలియన్ డాలర్లు ఖర్చుచేసింది. మిగతా ఐరోపాదేశాలు కలిసి 19949 మిలియన్ డాలర్లు ఖర్చుచేశాయి.

భారతప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖవారు
యు. ఎస్. ఎస్. ఆర్. బృందముయొక్క అత్యంత ఆకర్షణీయమైన
నృత్య, సంగీత కార్యక్రమాన్ని
తేనాంపేట, మద్రాసులోని
ఎస్. ఐ. ఇ. టి. స్త్రీలకళాశాల థియేటరులో
సమర్పిస్తూన్నారు
ఈ కార్యక్రమాలు ప్రతిరోజూ సాయంత్రం 6-30 గంటలకు
1964 డిసెంబరు 20, 21, 22 తేదీలలో ఉంటాయి
ప్రవేశ రుసుము: రూ. 10, 5, 3 మరియు 2.
టిక్కెట్లు మద్రాస్‌రాష్ట్ర సంగీత నాటక సంఘం వారికడ మరియు ప్రదర్శనస్థలమువద్ద లభించగలవు
DA-64-492

జాతి అభ్యున్నతికి 'చమురు కార్పొరేషన్' కార్యకలాపాలు

నగరంలో మొదటి సప్లయికేంద్రాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ప్రశంస

మదరాసు, డిశంబర్ 17: దేశంయొక్క ఆర్థికాభ్యున్నతికి, చమురు ప్రధానమని, ప్రభుత్వరంగంలో నెలకొల్పబడిన భారత చేమురు కార్పొరేషన్ ఉత్పత్తిశుద్ధి, వంపిణీలాంటి విస్తృత ఆశయాలతో జయప్రదంగా పనిచేస్తూ ఉండటం ఆనందించవలసిన విషయమనీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నిన్న సాయంత్రం దక్షిణాదికింతటికీ ప్రప్రథమంగా మదరాసునగరంలో వాల్‌టాక్స్‌రోడ్డులోని 'హిల్డ్స్ వార్ఫ్'నద్ద తొలి చమురు సప్లయి కేంద్రానికి పెట్రోల్‌బంక్ ప్రారంభోత్సవం జరుపుతూ వ్యక్తంచేశారు.

నిర్విఘ్నము, నిర్మాణాత్మకములయిన దృక్పథంతో వ్యవహరిస్తున్న ఈ కార్పొరేషన్, యితర చమురు కంపెనీలతో పోటీ చేస్తున్నదనటం సరికాదని ఆయన నిశదంచేశారు. ఈ కార్పొరేషన్ తన వివిధ కార్యకలాపాలద్వారా ఆర్జిస్తున్న లాభాలు, పొదుపు చేస్తున్న విదేశీ ద్రవ్యము జాతియొక్క ప్రయోజనానికే వినియోగం అవుతూ ఉన్నాయన్నారు.

చమురురంగంలో ప్రభుత్వం ప్రవేశించిందనే విమర్శకు అర్థంలేదని చెపుతూ, ప్రభుత్వం జీవితబీమాను స్వీకరించినప్పుడు గూడా యిదేవిధమైన విమర్శ జరిగి ఉన్నదనీ ముఖ్యమంత్రి చెప్పారు. జీవితబీమా కార్పొరేషన్ అద్భుతమైన అభివృద్ధి సాధించిందన్నారు. ఈ సందర్భంలో 'కార్పొరేషన్' అధ్యక్షుడు శ్రీ పి. ఏ. గోపాలకృష్ణన్ సామర్థ్యాన్ని, సేవలను ముఖ్యమంత్రి ప్రశంసించారు.

వైద్యుడు సలహాయిస్తే తప్ప పడనటూవిధి యున్నదని గ్రామీణ ప్రజల మనస్తత్వాన్ని ప్రస్తావిస్తూ, యీవాడు రవాణా శకటాల సంఖ్య అమితంగా పెరిగిపోయిందనీ, యీకారణంచేత, యిలాంటిచమురు సప్లయి కేంద్రాలకు ఎన్నటికైనా గిరాకీ ఉంటుందనీ ఆయన చెప్పారు. చమురు కార్పొరేషన్ యీ రకమైన సరఫరాకేంద్రాలను మరికొన్నిటిని ప్రారంభించగలదని ఆశిస్తున్నా నన్నారు.

భారత చమురు కార్పొరేషన్ దక్షిణవిభాగం మేనేజర్ శ్రీ జె. వి. కె. రావు ముఖ్యమంత్రికి తదితర అతిథులకు స్వాగతం చెపుతూ ఆంధ్రప్రదేశ్, మదరాసు, మైసూర్, కేరళరాష్ట్రాలతో గూడిన దక్షిణ ప్రాంతంలో కార్పొరేషన్ ప్రారంభించిన జైత్రయాత్రలో యీ కేంద్రం ప్రారంభోత్సవం ప్రథమ ఘట్టమన్నారు. కార్పొరేషన్ పురోభివృద్ధిని ప్రస్తావించి, 1962 లగాయితు కార్పొరేషన్ అమ్మకాలు అయిదురెట్లు పెరిగాయన్నారు. ప్రారంభంలో ఆయన, ముఖ్యమంత్రికి, అధ్యక్షుడు శ్రీ గోపాలకృష్ణన్‌కు పూలమాలలువేశారు.

దక్షిణ విభాగానికి చెందిన ప్రత్యేకపు వ్యవహారాల మేనేజర్ శ్రీ ఇ. ఎస్. వెంకటరామన్ వందన సమర్పణ చేశారు. ఈ సప్లయి కేంద్రం స్థాపనకు కావలసిన స్థలాన్ని-వర్తిట్టనుయిచ్చి తోడ్పడిన మదరాసు ప్రభుత్వానికి కార్పొరేషన్‌కు ఆయన కృతజ్ఞత తెలిపారు. నగరంలో రెండవ చమురు సప్లయి కేంద్రంగూడా త్వరలోనే ఏర్పడగలదన్నారు.

కల్‌టాక్స్ రోడ్డులోని ప్రథమ కేంద్రాన్ని శ్రీ ఎస్. ఎమ్. గురుస్వామి నిర్వహిస్తున్నారు.

మీ చర్మకాంతి
వికసితమగుటకు
ప్రతి రోజూ
వాడండి.
కేరళ
సాండల్‌వుడ్
సోప్
కేరళ సోప్స్ & ఆయిల్స్ లిమిటెడ్
సోప్ డిస్ట్రిబ్యూట్ విభాగము, కళ్ళికోట-11,
కేరళ ప్రభుత్వ సంస్థ
KSSL's KSO 2017L
మద్రాసు సిటీ ఏజెంట్లు: ది నేషనల్ ప్రొడెక్ట్సు సిండికేట్, 292, తిరువత్తియూర్ హైరోడ్, మద్రాసు-21.

మాన్స్‌ఫీల్డ్
కండ బలంగల టైర్



అధిక బలం, అధిక భద్రత, అధిక మైళ్ల నడక కోసం

ట్రక్ టైర్ నుంచి మీకు ముఖ్యంగా కావలసింది ఏమిటి? దృఢత్వం. గట్టితనం...కండబలం! అంటే మీరు కోరేది, మాన్స్‌ఫీల్డ్...కండబలంగల టైర్. మాన్స్‌ఫీల్డ్‌ను ఎంతో బలిష్టంగా చేసింది ఏదో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీని తలియ చూడండి. అది భారత దేశమందరి ఇష్టమైటలో అదుపాతనమైనది అని మీకు తోస్తుంది. ఇనట ప్రతి టైర్‌కున్న ప్రత్యేక శ్రద్ధ వహించబడుతుంది. ఆ శ్రద్ధ నిశ్చిత గురించియేగాని, సంఖ్య గురించి కాదు. రోజుకు ఎన్ని టైర్లు నిర్మింపబడుచున్నవా అను విషయం లెక్కలేదు...కాని ప్రతి ఒక్క టైరున్ను పరిపూర్ణతగల ఉత్తమమైనదగుటయే ముఖ్యాంశం. ప్రమాణమును నిలిపియుంచుట వల్లను, అందిత్రమైన శోధనవల్లను మీరుకొనే ప్రతి మాన్స్‌ఫీల్డ్ టైరున్ను మీకు అధిక బలమును...అధిక భద్రతను, అధికమైళ్ల నడకను, ఎక్కువసార్లు రీట్రెడ్ చేయు అనుకూలతను, అధిక బరువును మోసే శక్తిని సమకూర్చుచున్నది. కండబలం గల టైర్లు కావాలంటే మీరు కొనవలసింది మాన్స్‌ఫీల్డ్...అమెరికన్ సాంకేతిక నైపుణ్యానుసారం నిర్మింపబడినవి.

మాన్స్‌ఫీల్డ్ టైర్లు అనేక వివిధరకములు:
ట్రక్‌లకు: 'మల్టిమైలర్,' 'హై-లోడ్,' మరియు కార్లకు: 'ట్విన్-ట్రెడ్' ఇంకా స్కూటర్‌లకు మరియు మోటార్ సైకిళ్లకు కూడా టైర్లు గలవు.

ప్రత్యేకంగా రీసోర్స్ చేయబడిన స్టోర్: ప్రతి మాన్స్‌ఫీల్డ్ టైరున్ను గలదు. ఆ టైరున్ను నిర్మాణమందరి తోలు తేడని న్యాయంటి ఇవ్వబడినది.

మాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఎ. వారి సహకారంతో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేత నిర్మింపబడినవి. MRF
50 సంవత్సరములు టైర్ నిర్మాణ అనుభవం గల కంపెనీ
లింటాస్-MSF, 1-145 TL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras: 29766, 29767 & 21747; Hyderabad: 42703.